ప్రజాశక్తి
గురువారం 16 నవంబర్ 2023
8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

పార్కులు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, ఆటస్థలాలు...

కాదేదీ ప్రైవేటు'కు అనర్హం

జివిఎంసి, విఎంఆర్‌డిఎ రెంటిదీ అదే బాట

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

నగరంలో సామాన్యులు, మధ్యతరగతి ప్రజానీకానికి ఆటవిడుపు కలిగించే పార్కులు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, ఆటస్థలాలు, చిల్డ్రన్ ఎరీనా ఇలా చెప్పుకుంటూ పోతే అన్నీ ప్రయివేట్ ఆపరేటర్లకు వదిలేస్తున్నారు. ప్రజానీకాన్ని సైతం టూరిస్టులుగా చూసే విఎంఆర్‌డిఎ, జివిఎంసి అధికారుల దృష్టి కోణంతో అన్నిటికీ 'ఫీజుల' మోత మోగించేందుకు సిద్ధమవుతున్నారు. కూర్చొన్నా, చూసినా, ఆటలాడినా దేనికైనా వెల కట్టి జనం నుంచి వసూలు చేసే ప్రణాళికలను అమలు చేస్తున్నారు. ప్రయివేట్ వారికి లీజు పేరుతో ఒక్కొక్కటీ ధారాదత్తం చేయడంతో ఉచితంగా విశాఖ ప్రజలు సేదతీరడం, ఆహ్లాదకరంగా జీవించే పరిస్థితి సమీప భవిష్యత్‌లో కానరావడం లేదు. ఇప్పటికే నగర జీవిపై ఆర్థిక భారాలను జివిఎంసి మోపుతోంది. యూజర్ ఛార్జీలు, ఆస్తిపన్నుల పేర అధిక వసూళ్లకు పాల్పడుతోంది. విశాఖ సాగర తీరంలో ఆహ్లాదంగా గడిపేందుకు ఇక్కడ సహజ సంపదలను తిలకించేందుకు విశాఖ వాసులే కాకుండా ఉత్తరాంధ్ర, ఏపి, తెలంగాణ, ఉత్తరాది నుంచి భారీ సంఖ్యలో నిత్యం వస్తుంటారు. వారు ఎంతో కొంత చూసేందుకు ఎంట్రీ ఫీజులు, ఇతరత్రా ఏదైనా అన్నీ చూసుకుని తిరిగి తమ ప్రాంతాలకు వెళుతుంటారు. వీరి నుంచి విశాఖకు చాలా ఆదాయం లభిస్తూనే ఉంది. జివిఎంసి స్థాయీ సంఘ సమావేశాల్లో కొద్దిమంది అధికార పార్టీ సభ్యులు వీటిపై నిర్ణయం తీసుకుంటూ ఫీజుల మోతకు అంగీకరించడంపై 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు ఇప్పటికే తన అభ్యంతరాన్ని కమిషనర్, మేయర్‌కు వినతిపూర్వకంగా తెలియజేశారు. కానీ అధికార పార్టీ ఏం నిర్ణయిస్తే అది అమలైపోవడం నగర ప్రజలకు అశనిపాతంలా మారింది.

ప్రయివేటీకరణతో ఎంట్రీ ఫీజుల ఒత్తిడి..

నగరం నడిబొడ్డున సెంట్రల్ జైల్ (పాత) రోడ్డు వద్ద గల సిటీ సెంట్రల్ పార్కును విఎంఆర్‌డిఎ ప్రయివేట్‌కు పూర్తిగా వదిలేసింది. దీంతో మొదలైన ఫీజుల మోత నేటికీ మోగుతూనే ఉంది. తర్వాత ఎంవిపిలో రూ.20కోట్లతో నిర్మితమైన ఇండోర్ స్పోర్ట్స్ ఆడిటోరియాన్ని ఐదేళ్ల పాటు ప్రయివేట్ సంస్థకు కట్టబెట్టారు. రూ.వేలకు వేలు నెలవారీగా ఇక్కడ వసూళ్లు చేస్తున్నారు. ఈత కోసం ఆరాటపడి ఇక్కడకెవరైనా వెళితే రూ.6వేలకు పైగానే ఫీజు చెల్లించాల్సిందే. షటిల్‌బ్యాడ్మింటిన్ ఇతరత్రా అన్ని ఆటలకూ భారీ ఎత్తున వసూళ్లు చేస్తున్నారు. నిర్వహణ పేరుతో ఈ భారాలన్నీ జనంపై మోపుతున్నారు. రూ.వేల కోట్లు జివిఎంసికి నగర ప్రజల నుంచి పన్నులు, ఇతరత్రా ఆదాయం లభిస్తున్నా ఇంకా ఆర్థికంగా ప్రజలపై జరిమానాలు వేసేందుకే పాలకులు ఆరాటపడుతున్నారు. వుడా చిల్డ్రన్స్ ఎరీనాకు ఇదే గతి విఎంఆర్‌డిఎ పట్టించింది. తాజాగా ఆర్‌కెబీచ్‌లో జివిఎంసి ఆధునీకరించిన ఆక్వాస్పోర్ట్స్ కాంప్లెక్స్ ఈతకొలనును బిఎస్ కెమికల్స్ సంస్థకు మూడేళ్లపాటు లీజుకు ఇచ్చేశారు. ఇక్కడ ఇప్పటికే ఫీజుల మోత ఉంది. ప్రయివేట్ ఆపరేటర్ల రంగ ప్రవేశంతో ఇంకా ఫీజులు పెరగనున్నాయని నగర ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎండాడ పార్కును రూ.40లక్షలతో అభివృద్ధి చేశారు. గేట్లు, ఫెన్సింగ్ వేశారు. త్వరలో ఇక్కడ ఎంట్రీ ఫీజులు నిర్ణయించనున్నట్లు

మిగతా 2లో..

సరుకు రవాణాలో విశాఖ పోర్టు రికార్డు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : 2023-24 ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం పోర్టు అథారిటీ కేవలం 228 రోజుల్లో 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణా చేసి నూతన రికార్డును నెలకొల్పిందని పోర్టు అథారిటీ కార్యదర్శి టి. వేణుగోపాల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును హ్యాండిల్ చేసేందుకు 251 రోజుల సమయం పట్టిందని పేర్కొన్నారు. విశాఖపట్నం పోర్టు అథారిటీలోని నిబద్ధతతో కూడిన సిబ్బంది, పిపిపి ఆపరేటర్లు, వ్యాపార భాగస్వాముల సహకారంతో పోర్టు ఈ ఘనతను సాధించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ మేనేజర్ బి.రత్నశేఖర్, అతని సిబ్బందిని పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ప్రత్యేకంగా అభినందించారు. అంకిత భావంతో పనిచేసి 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 83 మిలియన్ మెట్రిక్ టన్నుల హ్యాండ్లింగ్ రికార్డును చేరుకోవాలని సూచించారు.

స్థాయీ సంఘ సమావేశంలో...

35 అంశాలు ఆమోదం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జివిఎంసి స్థాయీ సంఘ సమావేశంలో 35 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో స్థాయి సంఘం పొందుపరిచిన అజెండాలో 23 అంశాలతో పాటు టేబుల్ అజెండాలోని 13 అంశాలు కలిపి మొత్తంగా 36 అంశాలను సభ్యులు చర్చించారు. 2వ అంశంలో రెవెన్యూ విభాగానికి సంబంధించి తప్పుడు దస్తావేజులతో ఒక ఆస్తి పన్ను విధింపు విషయంలో నెలకొన్న ఫిర్యాదుపై అప్పటి అధికారులపై విచారణ చేపట్టాలని సభ్యులు నిర్ణయిస్తూ ఆ అంశాన్ని ఆమోదించినట్లు ఛైర్‌పర్సన్ తెలిపారు. 22వ అంశంపై చర్చ జరగగా, సమగ్ర వివరణను మరలా స్థాయి సంఘానికి తెలియజేయాలని సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ ఆ అంశాన్ని వాయిదా వేసినట్లు తెలిపారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి సుమారు రూ.7.91 కోట్ల అభివృద్ధి పనులకు, ప్రజా ఆరోగ్య విభాగానికి సంబంధించి కార్మికులు ఏర్పాటుకు సుమారు రూ.11.55 లక్షలు, రెవెన్యూ విభాగం మొదలైన అంశాలతో కలిపి మొత్తం 35 అంశాలను సభ్యులు ఆమోదించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి పి.నల్లనయ్య, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, పి.సింహాచలం, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, కార్యనిర్వాహక ఇంజినీర్లు శ్రీనివాస్, రత్నాకర్‌రెడ్డి, శాంతిరాజ్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ శేఖర్ పాల్గొన్నారు.

అవగాహనతోనే బాల్య వివాహాలను అరికట్టగలం

▶ వార్త 8లో..

ఏచూరి దృష్టికి హెటిరో పైపులైన్ సమస్య

▶ వార్త 8లో..

రెండో విడత సామాజిక సాధికార యాత్ర షెడ్యూల్

▶ వార్త 3లో..

పుస్తక పఠనంతో విజ్ఞానం

▶ వార్త 7లో..

ప్రజాశక్తి పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న జనరల్ మేనేజర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి బుక్ హౌస్‌లో పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : బాలల దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి బుక్ హౌస్ ఆధ్వర్యాన డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనను బుధవారం ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎం.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రత్యేక పుస్తక ప్రదర్శన ఈ నెల 21వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. ప్రదర్శనలో పిల్లలకు సంబంధించి సైన్సు, చరిత్ర, కథలు తదితర పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని తల్లిదండ్రులు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రదర్శన సందర్భంగా పుస్తకాలపై 10 నుంచి 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి బుక్ హౌస్ ఇన్‌ఛార్జి ఎన్.శంకరరావు, రాజేష్‌రెడ్డి, రాజ్‌కుమార్, రాజేష్, సంతోష్, రవికుమార్ పాల్గొన్నారు.

నగరంలో సెమీఫైనల్ సందడి

-ఆర్‌కె బీచ్‌లో జంబో స్క్రీన్ -వీక్షించిన క్రికెట్ అభిమానులు

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : ప్రపంచ కప్ క్రికెట్-2023లో భాగంగా బుధవారం ఇండియా - న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న సెమీ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఏసీఏ ఫ్యాన్ పార్క్ పేరుతో ఆర్‌కె.బీచ్ వద్ద భారీ స్క్రీన్ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఏసీఏ కార్యదర్శి మీడియాతో మాట్లాడుతూ ప్రపంచ కప్ సెమీ ఫైనల్ మ్యాచ్ క్రికెట్ అభిమానులంతా వీక్షించాలనే ఉద్దేశంతో విశాఖపట్టణంతో పాటు విజయవాడ, తిరుపతిలలో భారీ తెరలను ఏర్పాటుచేశామని తెలిపారు. ఈ ప్రయత్నానికి క్రీడాభిమానులు నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. సుమారు 10 వేల మంది బీచ్‌లో మ్యాచ్ వీక్షించేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. మ్యాచ్ ప్రారంభానికి ముందే బీచ్ రోడ్డుకు భారీగా అభిమానులు చేరుకుని ఎంతో ఉత్సహంగా కేరింతలు కొడుతూ మ్యాచ్‌ను వీక్షించారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 400 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఆర్‌కె.బీచ్‌లో ఇండియా-న్యూజిలాండ్ మ్యాచ్‌ను భారీ స్క్రీన్‌పై తిలకిస్తున్న క్రికెట్ అభిమానులు

మొదటి పేజీ తరువాయి..

కాదేదీ ప్రయి'వేటు'కు అనర్హం

తెలుస్తోంది. తెన్నేటిపార్కు, ఉడా పార్కు, కైలాసగిరి, తొట్లకొండ, ఫీజుల మోత మోగుతోంది. ఆఖరికి నూతనంగా నిర్మించిన టిటిడి కొండకు వెళ్లాలన్నా దిగువ వాహనాలకు ఫీజులు చెల్లించి వెళ్లాల్సిందే. నగరంలోని జనావాసాల్లో పలు పార్కులను జివిఎంసి, విఎంఆర్‌డిఎ ఏళ్లతరబడి వదిలేసిన వైనాలూ ఉన్నాయి. వీటిని స్థానిక అధికార పార్టీ నేతలు ఎక్కడికక్కడ కబ్జా చేసేయడం ఆనవాయితీగా మారిపోయింది. రుషికొండ, సాగర్‌నగర్, ఎండాడ తదితర చోట్ల ఇలాంటి పార్కుల ఆనవాళ్లు కూడా లేకుండా కబ్జాలకు గురౌతున్నాయి. ఫీజులపై దృష్టికంటే వీటిని నగరపాలకులు పరిరక్షిస్తే రూ.కోట్ల ఆదాయం జివిఎంసి, విఎంఆర్‌డిఎకు లభిస్తుందని పలువురు సూచిస్తున్నారు.

సిఎం దృష్టికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జిఓ సవరణలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఇళ్ల స్థలాల జిఒలో జర్నలిస్టులు కోరుతున్న సవరణలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఉత్తరాంధ్ర జిల్లాల వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తూ విడుదలచేసిన జిఒలో కొన్ని సవరణలు చేయాలని కోరుతూ సుబ్బారెడ్డికి విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ ఉత్తర్వుల్లో ఉన్న కొన్ని నిబంధనలు కారణంగా అత్యధిక శాతం మంది జర్నలిస్టులు ఎటువంటి లబ్ధిపొందలేరని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా 60:40 ప్రాతిపదిక కాకుండా 90:10 నిష్పత్తిలో చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ప్రభుత్వం నుంచి ఇళ్ల స్థలాలు పొందిన వారిని మినహాయించవచ్చు కానీ, భార్య, భర్త పేరున ఇంటి స్థలం, ఫ్లాట్, ఇల్లు ఉంటే అనర్హులని ప్రకటించడం వల్ల ఎనభై శాతానికి పైగా జర్నలిస్టులు నష్టపోతారని వివరించారు. 2023లో అక్రిడిటేషన్ లేని జర్నలిస్టులకు సీనియార్టీ ప్రాతిపదికన ఇళ్ల స్థలాల కేటాయింపునకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవాధ్యక్షులు జి.జనార్ధనరావు, అధ్యక్షుడు బి.రవికాంత్, సహాయ కార్యదర్శులు అనూరాధ, బందరు శివప్రసాద్, కోశాధికారి ఆలపాటి శరత్‌కుమార్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అండగా అమ్మ బ్లడ్ బ్యాంక్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : బాలల దినోత్సవం సందర్భంగా హెల్ప్ ఎన్జీవో, దాని అనుబంధ సంస్థలైన అమ్మ, మదర్ బ్లడ్ సెంటర్స్ వినూత్నంగా బాలల దినోత్సవ వేడుకలను స్థానిక వాసవి కళ్యాణ మండపంలో అనాథ పిల్లలతో బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె.ఆనందరెడ్డి హాజరై మాట్లాడారు. పిల్లలు ఈ ప్రపంచానికి గొప్ప వరమని, వారి బాల్యాన్ని ప్రేమ, ధైర్యంతో నింపితే అద్భుతాలు సృష్టించగలరన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఎసిపి త్రినాధ్, గాజువాక సిఐ లంకా భాస్కరరావు, ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ సౌత్ ఇండియా కో-ఆర్డినేటర్ తిలక్, అమ్మ, మదర్ బ్లడ్ సెంటర్స్ అధ్యక్షులు కిరణ్, ప్రధాన కార్యదర్శి గుప్తా, మేనేజర్ ఉరుకూటి చైతన్య పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై సమీక్ష

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెలలో ప్రారంభిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు సంబంధించి భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సాల్మన్ ఆరోక్యరాజ్ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునతో కలిసి యాత్ర సన్నద్ధత, కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాల్మన్ ఆరోక్యరాజ్ మాట్లాడుతూ, ఈ యాత్ర జనవరి 26వ తేదీ వరకు జరుగుతుందని, ప్రధానమంత్రి దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు నోడల్ అధికారి, ఆహ్వాన, ఉత్సవ కమీటీలను నియమించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన, సురక్ష బీమా యోజన, పోషన్ శక్తి నిర్మాన్ అభియాన్, జన్ ధన్ యోజన, చేతి వృత్తిదారుల పథకాలను ప్రచారం చేస్తూ రోజుకు రెండు పంచాయతీల్లో ప్రచార వాహనంతో చిత్ర ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను సమీకరించడం, అవగాహన కల్పించడం, వివిధ పథకాల కింద అర్హులై ఉండి ప్రయోజనం పొందని వారిని గుర్తించి అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిషత్ సిఇఒ ఎం.పోలినాయుడు కార్యక్రమ షెడ్యూల్, వివిధ శాఖల అధికారులు చేయాల్సిన వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో కె.మోహన్‌కుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి : పిడిఎస్‌ఒ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విద్యా కార్పోరేటీకరణ, కాషాయికరణ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం - 2020ని రద్దుచేయాలని పిడిఎస్‌ఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ డిమాండ్‌చేశారు. విద్యారంగంలో వస్తున్న మార్పులు - విద్యార్థుల కర్తవ్యాలు అనే అంశంపై పిడిఎస్‌ఒ ఆధ్వర్యాన బుధవారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ విద్యా విధానం ద్వారా ఎన్‌సిఇఆర్‌టి సిలబస్‌లో హిందూత్వ భావజాలాన్ని చొప్పిస్తూ, చరిత్ర వక్రీకరించి విద్యార్థుల మెదళ్లలో విషబీజాలు నాటుతున్నారని విమర్శించారు. మరోవైపు రాష్ట్రాన్ని విద్యారంగ ప్రయోగశాలగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మార్చి అటు ఉపాధ్యాయులను, ఇటు విద్యార్థులను గందరగోళ పరుస్తున్నారని విమర్శించారు. సిబిఎస్‌ఇ, ఐబి సిలబస్ అనీ, టోఫెల్ పరీక్షలనీ అస్తవ్యస్త విధానాలను పిల్లలపై బలవంతంగా రుద్దుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన కర్తవ్యం విద్యార్థుల ముందు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌ఒ రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను, విశాఖ జిల్లా అధ్యక్షులు పి.విశ్వనాధ్, కార్యదర్శి వి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
O.S.No.97/1995.

Between:-
Smt. Peela Subba Lakshmi. ....Plaintiff.
And:-
Sri. Kalla Appalaraju.(died) and 20 others ......Defendants.

NOTICE TO THE DEFENDANT No.21

D.21. Koyalada Indira, W/o Srinivasa Rao, D.No.45-30-10, near Sangam Office, Akkayyapalem, Visakhapatnam.

Please take notice that the above matter stands posted to **30.11.2023** for the appearance of the 21st defendant before the Honourable Court by 10.30 a.m. If you fail to appear before the said Honourable court by **10.30 a.m., on 30.11.2023** in person or through an advocate, the above matter will be decided in your absence and ex-parte. Advocate for the plaintiff.

CH.Damodar Rama Mohana Rao(Damu)
Advocate for the Plaintiff
Sai Bhavan, D.no:8-18/1-55,
Pradeepnagar, Vizianagaram,
Cell No: 9393328926

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT ANAKAPALLE
I.A.No. 107/2023 in O.S.No. 81/2015

Between:
Tatapudi Govinda and others ... Petitioners / Plaintiffs
And:
Bhagamanthula Ramanamma and others ... Respondents/Defendants
Proposed 8 to 10 Defendants:

నోటీసులు నిమిత్తం ప్రకటన

1.Bhagamanthula Usharani,
W/o. Late Narayanarao, D.No.39-8-67,
Muralinagar, Madhavadhara,
Visakhapatnam Urban - 530007.
2. Bhagamanthula Kamal Kishore,
W/o. Late Narayanarao, - Rest Do -
3. Bhagamanthula Lavanya,
D/o. Late Narayanarao, - Rest Do-

యిందలి దావాయందు 2వ ప్రతివాది అయిన భగమంతుల నారాయణరావుగారు చనిపోయిందున వారి స్థానే వారి వారసులు అయిన మిమ్ములను పై నెంబరు దావాయందు 8 నుండి 10 ప్రతివాదులుగా చేర్పించమని కోరుతూ L.R. పిటీషన్ దాఖలు చేసియున్నందున సదరు పిటీషన్ మీకు నోటీసులు నిమిత్తం వాయిదా అయివున్నందున మీరు స్వయంగా గాని లేదా అడ్వకేటుగారి ద్వారా గాని పై కోర్టు వారి యెదుటను **తే: 4-12-2023దీకి ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరుఅయి మీకు గల అభ్యంతరములను తెలియపరుచుకొనవలెను. లేనియెడల శ్రీకోర్టు వారు మీ పరోక్షమందు తీర్పు చెప్పడమగునని యిందుమూలంగా తెలియపర్చడమైనది.

LANKA JAGANNADHAM
LANKA PARVATEESWAR
Advocates, 3-5-7/B,
Narsingaraopeta,
Anakapalli-531001.
Anakapalli
Dt. 15-11-2023

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT ANAKAPALLE
I.A.No. 105/2023 in O.S.No. 81/2015

Between:
Tatapudi Govinda and others ... Petitioners / Plaintiffs
And:
Bhagamanthula Ramanamma and others ... Respondents/Defendants

నోటీసులు నిమిత్తం ప్రకటన

1.Bhagamanthula Usharani,
W/o. Late Narayanarao, D.No.39-8-67,
Muralinagar, Madhavadhara,
Visakhapatnam Urban - 530007.
2. Bhagamanthula Kamal Kishore,
W/o. Late Narayanarao, - Rest Do -
3. Bhagamanthula Lavanya,
D/o. Late Narayanarao, - Rest Do-

యిందలి దావాయందు 2వ ప్రతివాది అయిన భగమంతుల నారాయణరావుగారు చనిపోయిందున వారి స్థానే వారి వారసులు అయిన మిమ్ములను పై దావాయందు 8 నుండి 10 ప్రతివాదులుగా చేర్పించమని ABATEMENT పిటీషన్‌తో పాటు L.R. పిటీషన్ దాఖలు చేయుటలో జరిగిన 104 రోజులు ఆలస్యం CONDONE చేయించమని పై నెంబరు పిటీషన్ దాఖలు చేసియున్నందున, సదరు పిటీషన్ మీకు నోటీసులు నిమిత్తం వాయిదా అయివున్నందున మీరు స్వయంగా గాని లేదా అడ్వకేటుగారి ద్వారా గాని **తే: 4-12-2023దీకి ఉదయం గం. 10-30 ని॥లకు** పైకోర్టు వారి యెదుటను హాజరుఅయి మీకు గల అభ్యంతరములను తెలియపరుచుకొనవలెను. లేనియెడల శ్రీకోర్టు వారు మీ పరోక్షమందు తీర్పు చెప్పడమగునని యిందుమూలంగా తెలియపర్చడమైనది.

LANKA JAGANNADHAM
LANKA PARVATEESWAR
Advocates,
Anakapalli-531001.
Anakapalli
Dt. 15-11-2023

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT ANAKAPALLE
I.A.No. 106/2023 in O.S.No. 81/2015

Between:
Tatapudi Govinda and others ... Petitioners / Plaintiffs
And:
Bhagamanthula Ramanamma and others ... Respondents/Defendants

నోటీసులు నిమిత్తం ప్రకటన

1.Bhagamanthula Usharani,
W/o. Late Narayanarao, D.No.39-8-67,
Muralinagar, Madhavadhara,
Visakhapatnam Urban - 530007.
2. Bhagamanthula Kamal Kishore,
W/o. Late Narayanarao, - Rest Do -
3. Bhagamanthula Lavanya,
D/o. Late Narayanarao, - Rest Do-

యిందలి దావాయందు 2వ ప్రతివాది అయిన భగమంతుల నారాయణరావుగారు చనిపోయిందున వారి స్థానే వారి వారసులైన మిమ్ములను పై దావా యందు 8 నుండి 10 ప్రతివాదులుగా చేర్పించమని L.R. పిటీషన్ దాఖలు చేయుటలో జరిగిన ABATEMENT SETASIDE చేయించమని పై నెంబరు పిటీషన్ దాఖలు చేసియున్నందున, సదరు పిటీషన్ మీకు నోటీసులు నిమిత్తం వాయిదా అయివున్నందున మీరు స్వయంగా గాని లేదా అడ్వకేటుగారి ద్వారా గాని **తే: 4-12-2023దీకి ఉదయం గం. 10-30 ని॥లకు** పైకోర్టు వారి యెదుటను హాజరుఅయి మీకు గల అభ్యంతరములను తెలియపరుచుకొనవలెను. లేనియెడల శ్రీకోర్టు వారు మీ పరోక్షమందు తీర్పు చెప్పడమగునని యిందుమూలంగా తెలియపర్చడమైనది.

LANKA JAGANNADHAM
LANKA PARVATEESWAR
Advocates,
Anakapalli-531001.
Anakapalli
Dt. 15-11-2023

'కిడ్స్ గార్డెన్'లో బాలల దినోత్సవం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఎంవిపి కాలనీ ఉషోదయ జంక్షన్ వద్ద ఉన్న కిడ్స్‌గార్డెన్ పబ్లిక్ స్కూలులో బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.సాయిలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దావా సమన్లు
మహారాజశ్రీ అనకాపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 29 / 2023

Between:
The Federal Bank Ltd, Anakapalli ... వాది
And:
Gajavilli Srihari & Others .... ప్రతివాదులు
To
Defendant No. 1
Sri Gajavilli Srihari, S/o. Narasimharao,
DAV Public School, Phoolbagh Road,
Anakapalle

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా, మీరు బ్యాంకునందు లోను తీసుకొని తిరిగి తీర్చనందున, బ్యాంకు వారు మీపై పై కోర్టులో దావా వేసి సదరు బాకీ మీ వద్ద నుండి రాబట్టుకోరి, శ్రీకోర్టు వారి ఆర్డరు మేరకు మీకు కోర్టు నోటీసులు ఎన్నిమార్లు పంపినను మీరు తీసుకోనందున ఈ పేపరు పబ్లికేషను ద్వారా మీకు నోటసు పంపడమయినది. కావున **తేది: 07-12-2023ది పగలు 10-30 ని॥లకు** పై కోర్టు వారి యెదుట హాజరై మీ యొక్క అభ్యంతరముకు తెలియజేసుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడ మగును.

కె.వి.వి.వేణుగోపాల్‌రావు
వాదితరపు న్యాయవాది, అనకాపల్లి
సెల్: 9949454988
అనకాపల్లి
తే:15-11-2023

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: BHEEMUNIPATNAM
O.S.595/2022

Between:
Sri Akkireddy Ramu Naidu & 2 others ...Plaintiffs
And:
Thandrangi Santhosh and another ...Defendants

NOTICE

To
D-2:M/s. G.P.R. Housing Pvt. Ltd., D.No.30-15-171, 1st Floor, Saraswathi Park, Dabagardens, Visakhapatnam-20.

Please take notice that the above-named plaintiffs have instituted the above suit against you for a permanent injunction restraining the 1st defendant, his family members, men and agents from interfering with the plaint schedule property and you are the 2nd defendant in the suit and you are a proforma party since no relief is sought against you and the matter stands posted to **01-12-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **01-12-2023 at 10:30 A.M in** the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

VYDYULA RAVINDRA PRASAD,
Advocate, Visakhapatnam.

మహారాజశ్రీ అనకాపల్లి అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 45/2023 in O.S.No. 41 / 2021

Between:
Injarapu Venkata Rao ... Dhr/వాది
And:
Smt. Boddu Subba Lakshmi ... JDr / ప్రతివాది
To
JDR/Defendant:
Smt. Boddu Subba Lakshmi,
W/o. Mallikarjunarao, aged 55 years,
Hindu, Resident of D.No. 6-6-10,
Velpula Veedhi, Anakapalli,
Visakhapatnam District.

దావా సమను

పై నెంబరు అమలును Dhr/వాది గారు డిక్రీ బాకీని రాబట్టే నిమిత్తం అమలు తాలూకా షెడ్యూల్ ఆస్తిని వేలం వేయింపించకోరి JDr/ప్రతివాది పై దాఖలు చేసియుంటిరి. కాగా పై నెంబరు అమలులో JDr/ప్రతివాది అయిన మీకు రూలు 64 నోటీను నిమిత్తం **తే:11-12-2023దీకి** వాయిదా అయివున్నది. కావున మీరు సదరు తేదీన మీరు గాని మీ వకీలుగారి ద్వారా గాని పైకోర్టులో **ఉదయం గం.10-30 ని॥లకు** హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకోవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించడంమగునని యిందు మూలంగా తెలియపరచడమైనది.

లంక జగన్నాధం
లంక పార్వతీశ్వర్
అడ్వకేట్లు, అనకాపల్లి
అనకాపల్లి
తే:15-11-2023

IN THE HONOURABLE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT AT ANAKAPALLE
O.S.No. 92 / 2020

Between:
Namala Nookaratnam ... Plaintiff
And:
Neelagiri Satyavathi @ Rama and others ... Defendants
To,
3) Pindi Nagamani, W/o. Late Venkata Rao, Hindu, aged 43 years, Household duties, R/o. D.No.15-2, Virat Nagar, RR Venkata Puram, Visakhapatnam-29.
6) Yedla Maheswara Rao, S/o. Late Venkata Ramana, Hindu, aged 40 years,Business, R/o. D.No.15-2, Virat Nagar, RR Venkata Puram, Visakhapatnam-29.
9) Yedla Vasantha, D/o. Late Narasimha Murthy, Hindu, aged 28 years, Business, R/o. D.No.15-2, Virat Nagar, RR Venkata Puram, Visakhapatnam-29.

SUIT SUMMONS

The Plaintiff has filed the above suit for partition of Schedule Property and for other reliefs and the above suit stands posted to **Dt. 4-12-2023** for your appearance. Hence you are here by directed to appear either personally or through your counsel on that day before the above court and file your written statement, and if you fail to appear on or before **10-30 A.M. on Dt. 04-12-2023** the matter will be proceeded in your absence.

P.A.NARASIMHAM
Advocate,
Anakapalle.
Cell : 94400 25466
Anakapalle
Dt. 15-11-2023

IN THE HONOURABLE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT AT ANAKAPALLE
I.A. 110/2020 & I.A. 111 / 2020 IN O.S.No. 92 / 2020

Between:
Namala Nookaratnam ... Petitioner / Plaintiff
And:
Neelagiri Satyavathi @ Rama and others ... Respondents/ Defendants
To,
3) Pindi Nagamani, W/o. Late Venkata Rao, Hindu, aged 43 years, Household duties, R/o. D.No.15-2, Virat Nagar, RR Venkata Puram, Visakhapatnam-29.
6) Yedla Maheswara Rao, S/o. Late Venkata Ramana, Hindu, aged 40 years, Business, R/o. D.No.15-2, Virat Nagar, RR Venkata Puram, Visakhapatnam-29.
9) Yedla Vasantha, D/o. Late Narasimha Murthy, Hindu, aged 28 years, Business, R/o. D.No.15-2, Virat Nagar, RR Venkata Puram, Visakhapatnam-29.

I.A. NOTICE

The Petitioner/Plaintiff has filed the above petitions in I.A.110/2020 for an injunction not to demolish the petition schedule property and I.A.111/2020 for an injunction not to alienate the plaint schedule properties. The above petitions stands posted to **Dt.4-12-2023** for your appearance. Please therefore take notice that you should put your appeaance in the above court either personally or through your counsel, and put forth your defense in the above matter, on the day mentioned above. And if you fail to appear on or before **10-30 A.M. on Dt. 04-12-2023** the matter will be proceeded in your absence.

P.A.NARASIMHAM
Advocate, Anakapalle.
Cell : 94400 25466
Anakapalle
Dt. 15-11-2023

వెంటాడుతున్న దుర్భిక్షం!

- వర్షాభావంతో పొట్టదశలో వరిపైర్లు విలవిల
- డివిజన్‌లో 446 ఎకరాల్లో పంట నష్టం
- పశుగ్రాసానికి పనికి రానంతగా ఎండిన వరిచేను
- ఆవేదన చెందుతున్న అన్నదాతలు

మజ్జి పేటలో కొనవాడిపోయిన వరిపైరు

ప్రజాశక్తి -భీమునిపట్నం: ఈఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఆదినుంచి వర్షాభావ పరిస్థితులను అన్నదాతలను వెంటాడుతున్నాయి. గడచిన నాలుగు నెలలుగా కనీస స్థాయిలోనైనా వర్షాలు పడకపోవడంతో చెరువులు, పంటకాలువల కిందనున్న వరిపైర్లు సైతం కొనవాడిపోతున్నాయి. పొట్టదశలో ఉన్న పైర్లు, పశు గ్రాసానికి కూడా పనికి రానంతగా ఎండిపోతుండడంతో అన్నదాతలు విలవిల్లాడిపోతున్నారు.

సాగు విస్తీర్ణం పెరిగినా...

భీమిలి వ్యవసాయ డివిజన్ పరిధిలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాగు విస్తీర్ణం పెరిగినప్పటికీ, కనీసస్థాయిలోనైనా వర్షాలు కురవకపోవడంతో చెరువులు, పంట కాలువల ఆధారంగా వేసిన వరిపైర్లు సైతం ఎండిపోయాయి. భీమిలి మండలంలో వరి పంట సాధారణ విస్తీర్ణం 1327 ఎకరాలు కాగా, 1307 ఎకరాల్లోనూ, ఆనందపురంలో 1553 ఎకరాలకు గాను 1520 ఎకరాల్లో, పద్మనాభం మండలంలో 6,230 ఎకరాలకు గాను 6,605 ఎకరాల్లో వరినాట్లు పడ్డాయి. డివిజన్‌లో సాధారణ వరిసాగు విస్తీర్ణం 9,110 ఎకరాలకు గాను 9,432 ఎకరాల్లో ఉడుపులయ్యాయి.

446 ఎకరాల్లో ఎండిన వరి..

వరినాట్లు వేసిన తర్వాత వర్షాలు పూర్తిగా ఎత్తిపెట్టడంతో సాగునీటి సమస్య తలెత్తి డివిజన్‌లోని వరిపైర్లు కొనవాడిపోతున్నాయి. ఇప్పటివరకు 446 ఎకరాల్లో వరి పంట పూర్తిగా ఎండిపోగా, అనేక ఎకరాల్లో కొనఊపిరితో విలవిల్లాడిపోతున్నాయి. భీమిలి మండలంలో 216 ఎకరా లు, ఆనందపురంలో 10 ,పద్మనాభంలో 220 ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. సుమారు 600 మంది రైతులు నష్టపోయారు

భీమిలి మండలంలో మజ్జిపేట, నారాయణరాజు పేట, దాకమర్రి, ఆనందపురం మండలంలోని గోరింట, పేకేరు, బాకూరుపాలెం, ముచ్చెర్ల, తంగుడుబిల్లి, పద్మనాభం మండలంలోని నేరెళ్ల వలస,తునివలస, కొవ్వాడ, పెంట, ఐనాడ, బిఆర్ తాళ్ళవలస, బుడ్డివలస, గంధవరం గ్రామాల్లో వరి పంట పూర్తిగా ఎండిపోయింది.

గణనీయంగా తగ్గిన వర్షపాతం

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో జూన్ మొదలుకుని, అక్టోబర్ వరకు డివిజన్ పరిధిలో ఏ నెలలోనూ సాధారణం మాట అటుంచితే, కనీసస్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడమే ప్రస్తుత దుర్భిక్ష పరిస్థితులకు కారణమని రైతులు వాపోతున్నారు. పొట్ట దశను దాటి, గింజ కట్టి, పాలు పోసుకునే సమయంలో అక్టోబర్‌లో చాలినంత వర్షం కురవక వరిపంటకు తీవ్ర నష్టం జరిగింది

డివిజన్ పరిధిలో మండలాల వారీగా నమోదైన వర్షపాత వివరాలను పరిశీలిస్తే, భీమిలి మండలంలో జూన్‌లో 125 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతంకాగా, కేవలం18..1 మిమీ నమోదైంది జూలైలో 146.4 మిమీలకు గాను 127.8 మిమీ, ఆగస్టులో 176 మిమీకి గాను,117.6 మిమీ, సెప్టెంబర్‌లో 152.2 మిమీకి 98.1మి.మీ, ఇక అక్టోబర్‌లో 232.3 మిమీకి కేవలం 1.5 మి.మీ కురిసింది

పద్మనాభం మండలంలో జూన్‌లో 156.4 మిమీకిగాను 32.6 మిమీలు, జూలైలో 161మి.మీలకు గాను, ఆగస్టులో 263.4 మిమీలకుగాను 127 మిమీలు, సెప్టెంబర్‌లో 224.2 మిమీలకుగాను 124.7 మిమీ, అక్టోబర్‌లో 287మిమీకి గాను కేవలం 29.3 మిమీ కురిసింది

ఆనందపురంమండలంలో జూన్ లో 118.6 మిమీలకు గాను 14.5 మిమీలు, జూలైలో 183.6 మిమీలకుగాను, 127 మిమీలు, ఆగస్టులో 183.5 మిమీలకు గాను 91.3 మిమీలు, సెప్టెంబర్ లో 178 మిమీకిగాను 135 మిమీలు, అక్టోబర్‌లో 226 మిమీలకు గాను కేవలం 9.7మిమీల వర్షం కురిసింది.

అప్పు చేసి పెట్టుబడి పెట్టాను

. చెరువు కింద ఎకరా పొలంలో వరిసాగుచేసి, రూ 16 వేలు అప్పు చేసి పెట్టుబడి పెట్టాను. సరిపడా వర్షాలు లేక , చెరువులో నీరు చేరక వర్షాలు కురవక కళ్లెదుటే పంట ఎండి పోయింది. ఏమి చేయాలో దిక్కు తోచని పరిస్థితి.

బంటుపల్లి అప్పారావు, రైతు, మజ్జిపేట, భీమిలి మండలం

ఎండిపోయిన పైరును చూసి ఆవేదన చెందుతున్న రైతు

పంట చేతికి వచ్చే పరిస్థితి లేదు

ప్రకృతి పగబట్టింది. ఆరుగాలం కష్టపడి, వరిసాగు చేసినా ఫలితం దక్కలేదు. నారాయణరాజుపేటలో 3 ఎకరాల వరిసాగు చేస్తున్నాను. వర్షాలు కురవక వరి పంట ఎండిపోయింది. శ్రమ, పెట్టుబడి బూడిదలో పోసినట్లయ్యింది.

కనకల వెంకటరమణ, రైతు, లక్ష్మీపురం, భీమిలి మండలం

నేరాలు ఘోరాలు

140 కిలోల గంజాయి పట్టివేత

- ముగ్గురు నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:కారులో అక్రమంగా తరలిస్తున్న 140 కేజీల గంజాయి పట్టుకుని, ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు నర్సీపట్నం ఏఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా తెలిపారు. బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్లతో ఆయన మాట్లాడారు. ముందస్తు సమాచారం మేరకు నర్సీపట్నం రూరల్ సిఐ రమణయ్య, ఎస్సై ధనుంజయనాయుడు జరిపిన తనిఖీల్లో ఈ గంజాయి పట్టుబడిందన్నారు. ఈ సందర్భంగా కేరళ రాష్ట్రానికి చెందిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి కారుతో పాటు మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ రమణయ్య, ఎస్సై ధనుంజయనాయుడు పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి -గాజువాక : యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన భానోజీతోటలో బుధవారం చోటుచేసుకుంది.. దీనికి సంబంధించిన వివరాలివి. ఒడిశాకు చెందిన అభినవ్ సాహు (22) కోరమండల్‌లో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్నారు. భానోజీతోట, ఆరో నెంబరు రోడ్డులో నివాసం ఉంటున్నాడు. బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. దీనిపై న్యూపోర్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - ఆరిలోవ : 13వ వార్డు నగర శివారు ప్రాంతమైన శ్రీకృష్ణాపురం శ్మశానవాటిక సమీపంలో గుర్తు తెలియని పురుషుని మృతదేహం బుధవారం సాయంత్రం లభ్యమైంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఆరిలోవ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతదేహం పూర్తిగా చెడిపోవడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది.మృతుని ఆనవాలు, వయస్సు గుర్తుపట్టలేక పోయారు. దీంతో పోలీసులు మృతదేహాన్ని కెజిహెచ్ శవాగారానికి తరలించారు. పోలీసులు గుర్తుతెలియని మృతదేహంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోరమండల్ మెడికల్ సెంటర్ ప్రారంభం

మెడికల్ సెంటర్ ప్రారంభిస్తున్నకోరమండల్ ప్రతినిధులు

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి 58వ వార్డు శాంతినగర్‌లో కోరమండల్ మెడికల్ సెంటర్‌ను సంస్థ ప్రతినిధులుప్రారంభించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ జగదీశ్వరరావు, నాగేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ గుళివిందల లావణ్య, వార్డ్ అధ్యక్షులు కృష్ణ, సంస్థ ప్రతినిధులు యూనిట్ హెడ్, ఆర్ఎం జ్ఞానసుందరం, డిజిఎం హెచ్ఆర్ శ్రీనివాసరావు, సిఎస్ఆర్ హెడ్ జయగోపాల్, కార్పొరేట్, డాక్టర్ ఉదయ్, హేమంత్, ఎస్. వెంకటరమణ, సిఎస్ఆర్ డిప్యూటీ మేనేజర్ నారాయణ పాత్రుడు, ముఖ్య భద్రతాధికారి హెచ్ఆర్.శ్రీకాంత్, సీనియర్ మేనేజర్ పిఆర్.శర్మ, వేణు పాల్గొన్నారు.

జగన్ విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

మాట్లాడుతున్న టిడిపి నేత పల్లా

ప్రజాశక్తి -గాజువాక : అరాచక పాలనతో నవ్యాంధ్రను దోచుకుతింటున్న సిఎం జగన్ అండ్ కో కబంధ హస్తాల నుంచి రాష్ట్రాన్ని, ప్రజలను కాపాడడమే తెలుగుదేశం, జనసేన ఉమ్మడి లక్ష్యమని టిడిపి జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జనసేన అర్బన్ అధ్యక్షులు కోన తాతారావు స్పష్టం చేశారు. బుధవారం పాత గాజువాక టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ఆత్మీయ సమావేశంలో ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేశారు. అనంతరం పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ. రాష్ట్ర విశాల ప్రయోజనాలు దష్టిలో పెట్టుకొని చంద్రబాబు, పవన్ కల్యాణ్ పొత్తులపై చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని, దీనికి అందరం కట్టుబడి ఉండాలని తీర్మానించారు. జనసేన అర్బన్అధ్యక్షులు కోన తాతారావు మాట్లాడుతూ, అబద్దాలు, అవినీతి, విధ్వంసాలు, కుట్రలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ నుంచి ఆంధ్రాను కాపాడుకోవాలన్నారు. పార్టీ రాష్ట్ర పరిశీలకుడు కిమిడి రామ్‌మాలిక్, జనసేన, టిడిపి నేతలు గడసాల అప్పారావు, తిప్పల వెంకటరమణారెడ్డి. దల్లి గోవింద్‌రెడ్డి. గంధం వెంకట్రావు, ప్రసాదుల శ్రీనివాస్, పుచ్చ విజయకుమార్, బోండా జగన్, గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు., రౌత్ శ్రీనివాసరావు.మొల్లి ముత్యాల నాయుడు, ఎస్. అనంతలక్ష్మి పాల్గొన్నారు..

రెండవ విడత సామాజిక సాధికార యాత్ర షెడ్యూల్

ప్రజాశక్తి -మధురవాడ : పార్టీలెన్ని కలిసి పోటీచేసినా రానున్న ఎన్నికల్లో వైసిపిదే విజయమని ఆ పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో రెండవ విడత సామాజిక సాధికారయాత్ర షెడ్యూల్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలి విడత సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతమైం దన్నారు. రాష్ట్రంలోని.175 నియోజకవర్గాల్లో ఈ నెల 30 వరకు రెండోవిడత బస్సుయాత్ర జరుగుతుం దన్నారు. ఈనెల 16న బుధవారం నరసన్నపేట నుంచి మొదలై 30న అరకులోయలో ముగుస్తుందన్నారు. షెడ్యూల్ వివరాలివే. 16న రాజాం, 18న విశాఖ తూర్పు, 20న ఎలమంచిలి, 21న పాతపట్నం, 22న విశాఖ దక్షిణం, 23న బొబ్బిలి, 24న పాలకొండ, 25న పెందుర్తి, 27న ఎచ్చర్ల, 28న నెల్లిమర్ల, 29న కురపాం, 30న అరకులోయలో ఉంటుందని తెలిపారు.

సాధికార యాత్ర షెడ్యూల్ వివరాలు వెల్లడిస్తున్న సుబ్బారెడ్డి

సమావేశంలో ఎంపీ ఎంవివి.సత్యనారాయణ, ఎమ్మెల్యే లు తిప్పల నాగిరెడ్డి, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాసు పల్లి గణేష్‌కుమార్, ఎమ్మెల్సీలు సిహెచ్. వంశీకృష్ణ శ్రీని వాస్, వరుదు కళ్యాణి, పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురు వులు సమన్వయకర్త కెకె.రాజు, ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు, కార్యాలయ పర్యవేక్షకులు రవిరెడ్డి, పేడాడ రమణికుమారి, ద్రోణంరాజు శ్రీవాత్సవ పాల్గొన్నారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి-సీతమ్మధార : 42వ వార్డు రైల్వే న్యూకాలనీ ఆర్చ్ వద్ద శ్రీలక్ష్మీ గణేష్ రైల్వే న్యూకాలనీ వర్తక సేవాసంఘం ఆధ్వర్యంలో క్షేమకాళీ పంచరాత్రి మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నసమారాధనలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ కెకె.రాజు పాల్గొన్నారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. స్థానిక కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, బ్రహ్మాజీ, దాడి శ్రీను, బులెట్ శ్రీను, తాతాజీ, జిఆర్.కె రాజు, తిరుపతిరావు, గాలి ప్రసాద్, నారాయణ, కాశీప్రసాద్, సత్తిబాబు, కనకమహాలక్ష్మీ, గురుజీ రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముత్తంశెట్టిని కలిసిన పిల్లా

ప్రజాశక్తి -మధురవాడ: వైసిపి విశాఖ జిల్లా కమిటీలో ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా బాధ్యతలు చేపట్టిన పిల్లా సూరిబాబు బుధవారం మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో విశాఖ జిల్లా పార్టీ కమిటీలో స్థానం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి, ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు కోలాగురువులకు ధన్యవాదాలు తెలిపారు. సింహాచలం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, ఎనిమిదో వార్డు కార్పొరేటర్ ఎన్ అప్పారావును కలిశారు.

19న బొగ్గు ముక్కతో చిత్రకళపై శిక్షణ

ప్రజాశక్తి -మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో ఈనెల 19న ఆదివారం ఉదయం ఏడుగంటలకు ఆర్‌కె.బీచ్ కాళీమాత మందిరం ఎదుట బొగ్గుముక్కతో చిత్రకళపై ఉచిత వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ సీనియర్ మేనేజర్ సాగర్ గౌతమ్ తెలిపారు. వయస్సుతో సంబంధం లేకుండా ఔత్సాహికులెవరైనా ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనవచ్చని, గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నిపుణులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నవారికి శిక్షణ, మార్గదర్శకం చేస్తారన్నారు. ముందుగా పేర్లును నమోదు చేసుకున్న ఔత్సాహికులకు గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ద్వారా ఉచితంగా చిత్రరచనా సామగ్రి అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌ను సంప్రదించాలని సూచించారు.

బాలోత్సవాన్ని విజయవంతం చేయాలి

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిపిఎం కార్పొరేటర్ గంగారావు

ప్రజాశక్తి-ఉక్కునగరం : వచ్చేనెల 1,2 తేదీలలో వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉక్కునగరం అంబేద్కర్ కళాక్షేత్రంలో నిర్వహించే బాలోత్సవాన్ని విజయవంతం చేయాలని 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు కోరారు. బుధవారం ఉక్కునగరం సి భవన్‌లో బాలోత్సవ్ ప్రత్యేక కార్యక్రమాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ విశాఖ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలోత్సవాల్లో భాగంగా 20 అకడమిక్ అంశాలతో పాటు 14 సాంస్కృతిక అంశాలలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో పోటీలు జరుగుతాయన్నారు. అన్ని ప్రభుత్వ, మున్సిపల్, ప్రైవేట్, ఎయిడెడ్, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎన్ మూర్తి, కె.సుశీల, ఆర్.నరసింహ, కెవి ప్రసాద్, జె.నూకరాజు, టి.చిరంజీవి, ఎస్ సత్యనారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

బిటి రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ హేమలత

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి ఐదోవార్డులో మారికవలస, శివశక్తి నగర్ ప్రాంతాలలో బిటి.రోడ్డు, సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ మొల్లి హేమలత బుధవారం పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,వార్డు పరిధిలో రూ.104 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇంకా అనేక సమస్యలతోపాటు సౌకర్యాలను కల్పించాల్సి ఉందని, దీనిపై జివిఎంసి కౌన్సిల్ సమావేశాల్లో మేయర్, కమిషనర్ల దృష్టికి తీసుకెళ్లామన్నారు. తొందర్లోనే అవి కూడా దశల వారీగా పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, ముచ్చి రామునాయుడు, దేవర శివ, హనుమంతు, కంబపు కామరాజు పాల్గొన్నారు.

నిర్వాసిత కాలనీ అభివృద్ధికి కృషి

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

ప్రజాశక్తి -గాజువాక : నిర్వాసిత కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. బుధవారం జివిఎంసి 75వ వార్డు నీలాపు వీధి కుంచమాంబ ఆలయం పక్కనున్న ఖాళీ స్థలం చుట్టూ రూ.40లక్షలతో నిర్మించనున్న ప్రహరీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పెండింగ్ పనులన్నీ పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రహరీ నిర్మిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, గాజువాక వైసిపి సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి, నాయకులు గొందేశి మహేశ్వరరెడ్డి, పెద్దాడ సోమునాయుడు, ముసిరి శ్రీనివాసరావు, అండిబోయిన రామునాయుడు, దొమ్మేటి పెరుమాళ్, ములకలపల్లి పెంటయ్య, గొందేశి పెదరెడ్డి, తిప్పల నితీష్‌రెడ్డి, గొందేశి ప్రభాకరరెడ్డి, టిడిపి, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా పోస్టల్ సేవలు

మాట్లాడుతున్న సీనియర్ సూపరింటెండెంట్ రాహుల్

ప్రజాశక్తి-ఆనందపురం: గ్రామీణ ప్రాంతాలలో తపాలాశాఖ అందించే విస్తృత సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ ఆర్.రాహుల్ అన్నారు. మంగళవారం ఆనందపురం పోస్టాఫీస్‌లో 'మన ఊరు మన పోస్టాఫీస్' కార్యక్రమంలో భాగంగా పోస్టల్‌డిపార్ట్‌మెంట్ అందించే వివిధ రకాల పథకాలు, సేవలను వివరించారు. 2018లో ప్రారంభించిన పోస్టల్‌బ్యాంకింగ్ సేవల ద్వారా ఎటిఎం, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సంబంధమైన లావాదేవీలు, పోస్టల్ పాలసీలు, ఆధార్ సేవలను పోస్టాఫీసుల్లో అందిస్తున్నామన్నారు. కేవలం రూ.39 వార్షికప్రీమియంతో రూ.పది లక్షల వరకు ప్రమాదబీమా సౌకర్యాన్ని పోస్టల్ శాఖ అందిస్తోందన్నారు. హౌసింగ్, పర్సనల్ లోన్స్, వ్యవసాయ పరికరాలకు రుణాలను విశాఖ పోస్టల్ డివిజన్ పరిధిలోని దాదాపు 70 వరకు బ్రాంచ్‌ల్లో పొందవచ్చన్నారు. శొంఠ్యాం పోస్టాఫీస్‌ను త్వరలోనే సబ్‌పోస్టాఫీస్‌గా అప్‌గ్రేడ్ చేసి మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పోస్టల్ ద్వారా అందించే సేవలు, వివిధ బీమా, ఇతరత్రా పథకాలపై ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెస్ట్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ఎం సత్యనారాయణ, ఐపిపి మేనేజర్ శ్రీదేవి, ఆనందపురం బిపిఎం ఎంఎస్ హెచ్ కృష్ణ, సర్పంచ్ చందక లక్ష్మి, కార్యదర్శి శ్రీరామమూర్తి, సచివాలయ కన్వీనర్ సినగం రామారావు, చందక సూరిబాబు పాల్గొన్నారు.

ధర్నా జయప్రదానికి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి- సీతమ్మధార : కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 27, 28తేదీల్లో విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు జి వామనమూర్తి పిలుపునిచ్చారు. బుధవారం అక్కయ్యపాలెం నరసింహ నగర్ జంక్షన్‌లో ఆటో డ్రైవర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రావి కృష్ణ, ఎ.మహాలక్ష్మి నాయుడు,కె. శ్రీనివాసరావు, పి సాయికుమార్, కె. నర్సింగరావు పి సూర్యారావు, జి రాజా, ఎం రమణ, అనిల్, ఎ.అప్పారావు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యాన ఓటరు నమోదు

ప్రజాశక్తి - ఆరిలోవ : 11వ వార్డులో టిడిపి ఇన్‌ఛార్జ్ రాగతి అచ్యుతరావు, అధ్యక్షులు ముగడ రాజారావు ఆధ్వర్యంలో బుధవారం ఓటరు నమోదు, బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొన్నారు. వార్డులో అర్హులైన వారు స్వచ్ఛందంగా వచ్చి ఓటరు నమోదు చేసుకున్నారు. ఆబోతుల అప్పలనాయుడు, మూది అప్పారావు, క్రిష్ణంరాజు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని వెల్లంకి గ్రామంలో మామిడి లోవ, పెద్దిపాలెం, మచ్చవానిపాలెం గ్రామాల లబ్ధిదారులకు ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లను బిజెపి నేతలు పివివి. ప్రసాదరావు పట్నాయక్ ఆధ్వర్యంలో ఉప్పాడ అప్పారావు పంపిణీ చేశారు కార్యక్రమంలో బలిరెడ్డి శ్రీనివాసరావు,పిల్లా పార్వతి, ఎ..గణేశ్ రెడ్డి పాల్గొన్నారు

అప్పన్నను దర్శించిన గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి- సింహాచలం: సింహాద్రి అప్పన్నను బుధవారం గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్ర నాథ్ రాయ్ దర్శించుకున్నారు.

భవన నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి- ఆనందపురం: మండలంలోని బోని, గొట్టిపల్లి, పాలవలస గ్రామాలలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు సుబ్బారెడ్డి, ఎస్ఆర్వీంద్ర, ఇఇ శ్రీనివాసులు బుధవారం పరిశీలించారు. నిర్మాణాల్లో అలసత్వం, నాణ్యతలో రాజీ లేకుండా ప్లాన్‌ప్రకారం పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా బోని రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ల కొలతల విషయంలో సచివాలయ ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. భీమిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు అధికారులకు పలు సమస్యలను విన్నవించాడు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అధికారులు జగదీష్ బాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కార్టూన్లు వేయడంలో శిక్షణ

ప్రజాశక్తి - ఆరిలోవ : బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా దీనదయాల్‌పురం ప్రభుత్వ పరిశీలన గృహంలో బుధవారం కార్టూన్స్, బాలల పోటీలు అనే అంశంపై బాలలకు వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రముఖ కార్టూనిస్టు బి.హరి వెంకటరమణ పిల్లలకు కార్టూన్లు వేయడంలో మెళకువలు వివరించారు అనంతరం బాలలభవిష్యత్ అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. బాలుర గృహం పర్యవేక్షణాధికారి కె.వీరయ్య, వైద్యులు ఫణీంద్ర, సిబ్బంది వై.చిరంజీవి పాల్గొన్నారు.

రబీకి రాయితీపై అపరాల విత్తనాలు

ప్రజాశక్తి -పద్మనాభం: ఈ ఏడాది రబీ సీజన్‌లో రైతులకు 50శాతం రాయితీపై అపరాల విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయశాఖాధికారి ఎవి.చలం తెలిపారు. మండలంలోని అన్ని రైతుభరోసా కేంద్రాల్లో రైతులకు పంపిణీకి 50 క్వింటాళ్ల పెసలు, 15 క్వింటాళ్ల మినుములు, పది క్వింటాళ్ల రాగులు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, రైతుల ఆధార్‌కార్డుతో ఆర్‌బికెల వద్దకు వెళ్లి రాయితీపై విత్తనాలను పొందవచ్చన్నారు.

'స్నేహ చిరుమువ్వలు'ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

చిట్టి వలస ఎస్ఆర్‌కె విద్యాలయం, కణితి ఉన్నత పాఠశాలల్లో స్నేహ చిరుమువ్వలు ప్రత్యేక సంచిక ఆవిష్కరణలు

ప్రజాశక్తి- తగరపువలస : బాలల దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తి ముద్రించిన 'స్నేహ చిరుమువ్వలు' పిల్లల ప్రత్యేక సంచికను బుధవారం చిట్టివలస శ్రీరామకృష్ణ విద్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎంవి.శివ సాయికుమార్, ఎస్ ప్రసాదరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉక్కునగరం : వడ్లపూడి సమీపంలోని కణితి జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 'స్నేహ చిరుమువ్వలు' ప్రజాశక్తి బాలల ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం ఆరుణ, పీడీ మన్నాజీ, పలువురు ఉపాధ్యాయులు, ప్రజాశక్తి డెస్క్ ఇన్‌ఛార్జి కె.అప్పల నాయుడు, సర్క్యులేషన్ బాధ్యులు టి.అప్పలరాజు, యాడ్ ఎగ్జిక్యూటివ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జూ పార్కులోకి బాణసంచా నిషేధం

ప్రజాశక్తి - ఆరిలోవ : నాగుల చవితి రోజున జూలోకి సందర్శకులు ఎటువంటి పేలుడు సామగ్రి, నిషేధిత వస్తువులను తీసుకురావద్దని, అతిక్రమిస్తే జరిమానా తప్పదని జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా అన్నారు. నాగుల చవితి రోజున సందర్శకుల పూజలకు వీలుగా సాధారణ సమయం కన్నా ముందుగానే ఉదయం 7.30 గంటలకు జూ తెరుస్తారన్నారు. సందర్శకుల సౌకర్యార్థం జూ పార్కులో బెంచీలు, డస్ట్‌బిన్స్, సందర్శకులు సేదతీరేందుకు కొత్త ల్యాండ్ స్కాప్ ప్రాంతాలు, ఆర్‌ఓ ప్లాంట్స్, పిల్లల ఆటస్థలాలు మున్నగు వివిధ రకాల సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

19న చంద్రమోహన్ సంస్మరణసభ

ప్రజాశక్తి- సీతమ్మధార : 900పైగా చిత్రాల్లో తన సహజ నటనతో నవరసాలు పండించి, తెలుగు ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేసిన లెజెండరీ నటుడు చంద్రమోహన్ మరణం చిత్ర పరిశ్రమకు.తీరని లోటని వైజాగ్ ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు అన్నారు. ఈ నెల 19న సాయంత్రం ఆరు గంటలకు విశాఖ పౌర గ్రంథాలయంలో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో చంద్రమోహన్ సంస్మరణ సభ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో చంద్రమోహన్ చిన్నాన్న కుమార్తె నాగరాజ కుమారి, సీనియర్ నటులు మిశ్రో...ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొని, చంద్రమోహన్‌కు నివాళులర్పిస్తారన్నారు ఈసందర్భంగా కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకత్వంలో చంద్రమోహన్ నటించి, పలు అవార్డులు పొందిన సీతామహాలక్ష్మి (1978)తెలుగు సినిమాను ప్రదర్శిస్తామన్నారు.

జెడ్‌పి వైస్‌చైర్మన్ బరిలో గిరిబాబు

- బి ఫారం అందజేసిన వైసిపి ముఖ్యనేతలు

ప్రజాశక్తి -పద్మనాభం: విశాఖపట్నం జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ పోటీ బరిలో స్థానిక జెడ్‌పిటిసి సుంకర గిరిబాబు ఉన్నారు. ఈ మేరకు వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పార్టీ జిలా అధ్యక్షుడు కోలా గురువులు నుంచి బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో బి.పారం స్వీకరించారు. కార్యక్రమంలో పద్మనాభం ఎంపిపి రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు కె.లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

ప్రజాశక్తి -ములగాడ : పారిశ్రామిక ప్రాంతం 62వ వార్డు దుర్గానగర్ గ్రౌండ్‌లో తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వైద్యశిబిరానికి మంచి స్పందన వచ్చింది. గీతం వర్సిటీ అధ్యక్షుడు శ్రీభరత్, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ప్రోద్బలంతో నిర్వహించిన వైద్యశిబిరంలో 330 మందికి వైద్య పరీక్షలు చేశారు. చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గణబాబు, జనసేన పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త అంగా ప్రశాంతి, 63వ వార్డ్ కార్పొరేటర్ గల్లా చిన్న పాల్గొన్నారు

గర్భిణులకు సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి-సీతమ్మధార : దక్షిణ నియోజకవర్గ వైసిపి సీనియర్ నేత సీతంరాజు సుధాకర్ ఆర్థిక సహాయంతో 33వ వార్డు కుమ్మరివీధి అంగన్వాడీ కేంద్రంలో వైసిపి వార్డు అధ్యక్షుడు రంధి గోపీకృష్ణ ఆధ్వర్యంలో వార్డు పరిధిలోని 350 మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో పల్లా శ్రీహరిరెడ్డి, ఆడారి వెంకట్ మహేష్, చిన్నమ్ములు, నారాయణరెడ్డి,బీసెట్టి రాజు, అయ్యప్ప రెడ్డి, మదీనఖాన్, బూర్ల చిన్న, మానస, ఈశ్వరరావు, నందు, రవణమ్మ పాల్గొన్నారు.

దోబీఖానా షెడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -ఆనందపురం: గంభీరం పంచాయతీ గంభీరం, బోయపాలెం గ్రామాలకు చెందిన 50 రజక కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా దోబీఖానా నిర్మాణ పనులకు బుధవారం వైస్ ఎంపిపి బొట్టా ధనలక్ష్మి రామకృష్ణ, వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ నిధులతో దోబీఖానాలోరెండు షెడ్లు, బోర్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రజకులు ఎన్నాళ్లగానో ఎదురుచూస్తున్న దోబీఖానా సౌకర్యాలను ఎట్టకేలకు కల్పిస్తున్నట్లు తెలిపారు. సెక్రటరీ చలపతి, ఇంజినీర్ హర్ష, ఇళిపిల్లి నర్సింగ్, తెడ్డు గోవింద్, దొడ్డి పద్మ, కిలాణి శ్రీను, ప్రెసిడెంట్ రాము, శ్రీను, రజక సంఘం పెద్దలు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి అయ్యన్న

ప్రజాశక్తి-అనకాపల్లి

రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన పార్టీలు ఉమ్మడిగా కార్యాచరణ రూపొందించినట్లు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. స్థానిక ఉప్పల చంద్రశేఖరరావు కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా అయ్యన్నపాత్రుడు మాట్లాడారు. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని టిడిపి జనసేన కలిసి పని చేస్తున్నాయన్నారు. టిడిపి, జనసేన అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పీలా గోవింద సత్యనారాయణ, పరుచూరి భాస్కరరావు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థుల విజయంతో అధికారం చేపడతామన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నీలబాబు, మళ్ల సురేంద్ర, కోట్ని బాలాజీ, కాయల మురళి, జనసేన నాయకులు దూలం గోపి, పావడ కామరాజు, పల్లెల గణేష్, బుదిరెడ్డి చిన్న పాల్గొన్నారు.

పెందుర్తి నియోజకవర్గ సమావేశం

సబ్బవరం : మండలంలోని గొటివాడ బిఎస్ఎన్ కళ్యాణ మండపంలో పెందుర్తి నియోజకవర్గ టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశం మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు, జనసేన, ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలన్నారు. ఛిద్రమైన రోడ్లపై ఈ నెల 18, 19 తేదీల్లో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఇరు పార్టీల జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.

చోడవరం నియోజకవర్గ సమావేశం

చోడవరం : టిడిపి, జనసేన సమన్వయంతో ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఆయా పార్టీల నాయకులు తెలిపారు. బుధవారం లక్ష్మమ్మ కళ్యాణమండపంలో టిడిపి జనసేన నియోజకవర్గ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీష్, మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్య బాబు, నాయకులు గూనూరు మల్లు నాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎస్ఎన్.రాజు మాట్లాడారు. నియోజకవర్గంలో రోడ్ల, ఇరిగేషన్ సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ పరిశీలకులు మూర్తి యాదవ్, టిడిపి నాయకులు గోకివాడ కోటేశ్వరరావు, నాగ గంగాధర్, వియ్యపు అప్పారావు, నందవరపు రమాదేవి పాల్గొన్నారు.

జనసేనలో గ్రూపుల గోల

- ఆత్మీయ సమావేశంలో మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడంపై ఒక వర్గం ఆగ్రహం

- పరుచూరికి వ్యతిరేకంగా నినాదాలు

జనసేన నేతలను సముదాయిస్తున్న టిడిపి నేత పీలా

ప్రజాశక్తి-అనకాపల్లి

జనసేన పార్టీలో గ్రూపుల గోల మొదలైంది. తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు బుధవారం స్థానిక ఉప్పల చంద్రశేఖరరావు కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశం కొద్దిసేపు రసాభాసగా మారింది. ఈ సమావేశంలో టిడిపికి చెందిన కొందరు నాయకులు, జనసేన పార్టీ నుంచి ముగ్గురు నాయకులు మాట్లాడేందుకు అవకాశం ఆయా పార్టీలు ఇచ్చాయి. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరుచూరి భాస్కరరావు ముగ్గురికే అవకాశం ఇవ్వడంతో ఆ పార్టీలో మరో గ్రూపునకు చెందిన దూలం గోపి, మళ్ల శ్రీను, తాడి రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో ముందు నుంచి పనిచేస్తూ, ప్రజా సమస్యలపై స్పందిస్తున్న తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకపోవడం ఏమిటనీ వారు పరుచూరిని ప్రశ్నించారు. పరుచూరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, నాయకులు సర్దిచెప్పగా, ఇంతలో పరుచూరి మైకు పుచ్చుకొని తమకు ఇష్టమైన వారిని మాట్లాడిస్తామని చెప్పడంతో తిరిగి దూలం గోపి గ్రూపు ఒక దశలో పరుచూరి భాస్కరరావుపైకి దూసుకు వెళ్లారు. ఎట్టకేలకు టిడిపి నాయకులు సర్ది చెప్పి సమావేశం కొనసాగించగా, పరుచూరికి వ్యతిరేకంగా జనసేన రెండో గ్రూపు నినాదాలు చేస్తూనే ఉంది. మొదటి ఆత్మీయ సమావేశంలోనే జనసేనలోని ఇరు గ్రూపులు బాహాబాహీకి దిగడంతో భవిష్యత్తులో జరిగే సమావేశాలు, కార్యాచరణ ఏ విధంగా ఉంటుందోనని ఇరువర్గాలు ఆందోళనలో ఉన్నాయి.

ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి కోరారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరణించిన, వేరే ఊరు వెళ్లిపోయిన, రెండు చోట్ల నమోదు చేయబడినటువంటి ఓటర్లను గుర్తించి అధికారులకు తెలియజేయాలని కోరారు. జనవరి 5వ తేదీన తుది జాబితా తయారవుతున్న నేపథ్యంలో డిసెంబర్ 9వ తేదీ లోగా మార్పులు చేర్పులను గూర్చి ఈఆర్వోలు లేదా ఏఈఆర్వోలకు లేదా కలెక్టర్ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా తెలియజేయాలని సూచించారు. ఓటర్ల జాబితా నమోదులో తొలగింపుల్లో ఉద్దేశపూర్వకంగా ఏమైనా తప్పులు చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ బి దయానిధి, ఆర్డీవోలు చిన్ని కృష్ణ, జయరాం, రామలక్ష్మి, మనోరమ, సిహెచ్.అయ్యన్నపాత్రుడు, వంగలపూడి అనిత, పీలా గోవింద సత్యనారాయణ (టిడిపి), గొర్లె సూరిబాబు (వైసిపి), డి.పరమేశ్వర రావు, సిహెచ్. నాగేశ్వరరావు (బిజెపి), కే.హరినాథ్ బాబు (ఆమ్‌ఆద్మీ), ఎస్వి.వి.రామచంద్రరావు (బి.ఎస్.పి), ఏఈ ఆర్వోలు ఎంపి రత్నం, తిరుమల బాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి, డిటి రవికుమార్, ఎస్.ఏ.తులసీరామ్ పాల్గొన్నారు.

చౌడువాడ పిఎసిఎస్ వార్షికోత్సవం

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని చౌడవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం 70 వార్షికోత్సవ వేడుకలు ఆ సంఘ అధ్యక్షులు ఆకుల సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డిసిసిబి డైరెక్టర్ సల్ల సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ కో-ఆపరేటివ్ సొసైటీలు అన్ని రంగాల్లో రాణించి దినదిన అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రైతులకు కావలసిన రుణాలు, ఎరువులు, పురుగు మందులతో పాటు దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు అందజేసి రైతులను ఆదుకున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో రైతులు ప్రజలు సహకారంతో ఈ పరపతి సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో చోడవరం డిఎల్‌సిఓ రాజశేఖర్, విద్యాధికారి సోమేశ్వరరావు, డిసిసిబి మేనేజర్ వసచంద్రరావు, సీఈఓ సత్యనారాయణమూర్తి, సంఘ డైరెక్టర్లు పాల్గొన్నారు.

కార్తీకమాస ఉత్సవాలను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-అనకాపల్లి : 407 సంవత్సరాల అతి పురాతనమైన అనకాపల్లి గవరపాలెం కోటవీధిలో భోగ లింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ డాక్టర్ సత్యవతి, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు సహకారంతో ఈనెల 14 నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ కార్యక్రమాల నిర్వహణకు క్వాలిటీ స్వీట్స్, బెస్ట్ ఫ్రెండ్స్ క్లబ్, షణ్ముఖ స్వీట్ సెంటర్, విశాఖ ఫైనాన్సియర్స్ అసోసియేషన్, నూకాంబిక ఫ్రెండ్స్ సిండికేట్ సహకరిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆలయ ధర్మకర్తలు వాసుపల్లి తాతయ్యలు, కో ఆప్షన్ సభ్యులు అర్చకులు పేరూరి నారాయణరావు, కొణతాల కృష్ణంరాజు, కాంద్రేగుల రాము, కొణతాల త్రినాధరావు, మెల్లిపాక ఈశ్వరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పురోగతిపై ఎంపీ ఆరా

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బీశెట్టి వెంకట సత్యవతి బుధవారం అనకాపల్లిలో సుడిగాలి పర్యటన చేశారు. పలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో మాట్లాడి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్టీఆర్ గ్రౌండ్లో ఎంపీ లాడ్స్ నిధులు రూ.70 లక్షలతో బాలిక క్రీడాకారులకు వసతిగా చేపడుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. జిల్లా స్పోర్ట్స్ కార్యాలయం, సచివాలయ కార్యాలయం, మరుగుదొడ్ల తదితర నిర్మాణాలు చేయాలని సలహాలు ఇచ్చారు. ఎన్టీఆర్ మైదానాన్ని కోటి రూపాయలతో నిర్మిస్తున్నామన్నారు. క్రికెట్, వాలీబాల్, హాకీ వంటి ఆటలతో పాటు వాకింగ్ ట్రాక్, తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. అనంతరం శారద నది ఒడ్డున శాంతి పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించారు. తుమ్మపాల బొజ్జన్నకొండ వద్ద చేపడుతున్న టూరిస్ట్ ఎమినిటీ సెంటర్‌ను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతమైన సీతానగరంలో పర్యటించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అనువుగా క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు సర్వ శిక్ష అభియాన్ అధికారులతో మాట్లాడారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వైసిపి నాయకులు డాక్టర్ విష్ణుమూర్తి, గైపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవలో డయాలసిస్ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక సత్యదేవ్ హాస్పిటల్‌లో డయాలసిస్ విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ అనకాపల్లి పట్టణ ప్రాంతంలో ఎక్కడా డయాలసిస్ సర్వీసులు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురై, వైజాగ్ వెళ్లవలసి వస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఎమర్జెన్సీ గా ఏ పేషెంట్ కైన డయాలసిస్ అవసరమైన ఇక్కడ అందుబాటులో ఒక్క డయాలసిస్ నిర్వహించే ఆసుపత్రి కూడా లేదన్నారు. ఇప్పుడు రెండు డయాలసిస్ మిషన్లతో ముందు అవసరాన్ని తీర్చేలా, సత్యదేవ్ హాస్పిటల్‌లో డయాలసిస్ ప్రక్రియను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. పేషెంట్లు పెరిగితే మరిన్ని మిషిన్లు తీసుకొచ్చే అవకాశం ఉందని డాక్టర్ లక్ష్మీనరసింహారావు తెలిపారు. త్వరలో గుండెకు, ఆంజియోగ్రం, స్టెంట్లు కూడా వేయగలిగే కార్డియాక్ కాత్ ల్యాబ్ కూడా తీసుకొచ్చే అవకాశం ఉందన్నారు.

విద్యా దీవెనకు బ్యాంకు ఖాతా ప్రారంభించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన 2022 -23 విద్యా సంవత్సరానికి నాలుగో విడత తీసుకునేందుకు చదువు పూర్తి చేసిన విద్యార్థులు తమ తల్లితో కలిసి ఉమ్మడి బ్యాంకు ఖాతాను ఈనెల 28న ప్రారంభించాలని జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారత అధికారి టి అజయ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి, విద్యార్థి తల్లికి సంబంధించిన మూడేసి పాస్పోర్టు సైజు ఫోటోలు, ఆధార్ కార్డులు, విద్యార్థి గుర్తింపు కార్డు, పుట్టిన తేదీ లేదా పదవ తరగతి మార్కుల జాబితా ఉండాలన్నారు. విద్యార్థి, తల్లి తండ్రి ఉమ్మడి ఖాతాలో ఎటువంటి డెబిట్ కార్డు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సౌకర్యం ఉండరాదన్నారు. ఉమ్మడి ఖాతా తెరిచిన తర్వాత ఆ వివరాలను తమ సచివాలయాల్లో ఖాతా వివరాలను తెలియజేయాలని సూచించారు. వివరాలను నవంబర్ 24 లోపు నవ శకం పోర్టల్‌లో పొందుపరచాలన్నారు. ఎస్సీ విద్యార్థులకు, 2022, 2023 విద్యార్థులకు ఉమ్మడి ఖాతా అవసరం లేదన్నారు.

కొత్త నాటకాలకు తెరతీసిన చంద్రబాబు

ప్రజాశక్తి-అనకాపల్లి : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఓ పెద్ద మోసగాడని, ఆయన ఇప్పుడు కొత్త నాటకాలకు తెరతీశారని ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డ్ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ అన్నారు. అనకాపల్లి మండలం గొలగం గ్రామంలో బుధవారం ఆవు బాబు నాటకం – జగనే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి చేసినటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి, చంద్రబాబు మోసం తీరు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొర్లె సూరిబాబు, వైసిపి మండల అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద, నర్సింగరావు పాల్గొన్నారు.

సమస్యలు సత్వర పరిష్కారానికి కృషి

జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

ప్రజాశక్తి-పరవాడ

స్పందన ద్వారా వచ్చే ఫిర్యాదులు, సమస్యలు సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి తెలిపారు. మండలంలోని వెన్నెలపాలెం ఏసీ కళ్యాణ మండపంలో అన్ని శాఖల అధికారులతో బుధవారం జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమం కలెక్టర్ నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను, దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు అందజేశారు. నిర్దిష్ట సమయంలో విచారణ చేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదుల్లో రెవెన్యూకు సంబంధించి అర్జీలు 51, సర్వేకు 4 అర్జీలు, వివిధ శాఖలకు చెందిన అర్జీలు 12 మొత్తం 67 అర్జీలను స్వీకరించారు.

మండల సమస్యలపై వినతి

పరవాడలో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెప్పుకుందాం కార్యక్రమంలో బోద్దపు వానిపాలెం గ్రామానికి చెందిన బోద్దపు చిన్నారావు మండలంలోని వివిధ సమస్యలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సింహాద్రి ఎన్టిపిసి ఫ్లైయాష్ వ్యర్థాలను లారీల ద్వారా రవాణా చేయడం వల్ల ఇబ్బందులు, హిందూజా పవర్ ప్లాంట్‌కు లారీల ద్వారా బొగ్గు రవాణా సమయంలో ఇబ్బందులు తదితర సమస్యలపై విన్నవించారు.

గొల్లగుంట ముస్లిం శ్మశానవాటికకు రక్షణ కల్పించాలని వినతి

మండలంలోని రావాడ పంచాయతీ పరిధి గొల్లగుంట గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీల శ్మశాన వాటికకు రక్షణ కల్పించాలని ఆ గ్రామానికి చెందిన ప్రజలు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. అచ్యుతాపురం మండలం నడింపల్లి రెవిన్యూ సర్వేనెంబర్ 2లో సుమారు 80సెంట్లు విస్తీర్ణంలో ముస్లిం స్మశాన వాటిక స్థలం ఉందని, తమ పూర్వీకుల కాలం నుండి అక్కడ ఖననం చేసుకుంటున్నామని వారు తెలిపారు. ఇటీవలే దాతల సహకారంతో శ్మశాన వాటిక స్థలం చుట్టూ పెన్సింగ్ పోల్స్ వేసుకుంటే గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో తొలగించారని, దీనిపై రెవిన్యూ, పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. స్మశానవాటిక స్థలాన్ని ప్రయివేట్ భూమిగా నేడు అధికారులు చిత్రీకరిస్తున్నారని వాపోయారు. స్మశాన వాటికకు రక్షణ కల్పించి, రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు కొన రామారావు, గొల్లగుంట వార్డు సభ్యులు షేక్ అలీ, వైసిపి నాయకులు కావాలి వాసు, మాజీ వార్డు సభ్యులు మౌలాలి, గ్రామ పెద్దలు అబ్దుల్ జలీల్ పాల్గొన్నారు.

ముందస్తు సమాచారం ఇవ్వని అధికారులు

మండల కేంద్రంలో ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అధికారులు ప్రజలకు ఒక వారం ముందు నుండే సమాచారం ఇవ్వడం, దండోరా, ఇతర ప్రసార సాధనాల ద్వారా తెలియజేయాల్సి ఉండగా, ఆ పని చేయలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నాయకులకు తప్ప, ప్రజలకు ముఖ్యంగా పేదలకు స్పందన సమాచారం తెలియచేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ముందుగా స్పందన సమాచారం తెలియజేసి ఉంటే ప్రజల నుండి అధిక మొత్తంలో వినతులు వచ్చి ఉండేవి. ఈ కార్యక్రమం గురించి తమకు తెలియదని పలువురు అంటున్నారు.

రైతులను ఆదుకోవాలి : సిపిఐ

ప్రజాశక్తి- కశింకోట : అనకాపల్లి జిల్లాలో కరువు మండలాలను గుర్తించి రైతులను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కశింకోట మండలంలో బుధవారం ఎండిన వరి పంట పొలాలను సిపిఐ నాయకులు పరిశీలన చేశారు. పంటలు నష్ట పోయిన రైతులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ జిల్లాలో కరువు విలయతాండవం చేస్తుంటే రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్ మొద్దు నిద్రలో ఉన్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనం దెబ్బతీసేలా ఉన్న కృష్ణా జలాల పునఃపంపిణీపై గెజిట్ నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా, రాష్ట్ర కరువు పరిస్థితులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఈనెల 20, 21 తేదీలలో సిపిఐ ఆధ్వర్యంలో 30 గంటల దీక్షలు చేపడుతున్నామని, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, నాయకులు కేఎస్ సన్యాసిరావు, దేముడు బాబు, అప్పలరాజు, శంకరరావు, పాల్గొన్నారు.

గోవాడ మాజీ సర్పంచ్ ఏడువాక మృతి

ప్రజాశక్తి-చోడవరం : గోవాడ మాజీ సర్పంచ్ ఏడువాక సింహాచలం నాయుడు (85) బుధవారం గుండెపోటుతో మరణించారు. ఆయన గతంలో గోవాడ సర్పంచ్‌గా ఏళ్లపాటు పనిచేశారు. ఉప సర్పంచ్‌గాను కొనసాగారు. వివాదరహితుడైన సింహాచలం మృతికి స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు, గూడూరు మల్లు నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు తదితరులు నివాళు లర్పించారు.

ఎన్‌టిపిసి ఆధ్వర్యాన చిత్ర లేఖనం పోటీలు

ప్రజాశక్తి-పరవాడ : బాలల దినోత్సవం సందర్భంగా ఎన్‌టిపిసి సింహాద్రి ఆధ్వర్యాన వివిధ పాఠశాలల విద్యార్థులకు శక్తి సంరక్షణపై చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. ఎన్‌టిపిసి దీపాంజలి నగర్ సంయుక్త హాల్లో జరిగిన ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికైనా విద్యార్థులందరూ పాల్గొన్నారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను డ్రాయింగ్ పేపర్‌పై చూపించారు. ఈ పోటీలు 5,6,7 తరగతుల వరకు ఒక గ్రూపు, 8, 9, 10 తరగతుల విద్యార్థులు ఒక గ్రూపుగా నిర్వహించారు. ఒకొక్క గ్రూప్ నుండి 55 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పరవాడ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. 5వ తరగతి చదువుతున్న పప్పల అజయ్ ప్రసాద్‌కు రూ.2220, 9వ తరగతి చదువుతున్న పి.దుర్గ ప్రసాద్‌కు రూ.2500 నగదు బహుమతులు అందజేశారు. హెచ్ఎం బి.అప్పల నాయుడు విద్యార్థులను, డ్రాయింగ్ టీచర్ కెఆర్ మహేశ్వరరావు అభినందించారు.

20న కార్మిక, కర్షక, ప్రజా సంఘాల సమావేశం

ప్రజాశక్తి- అనకాపల్లి : కేంద్రంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం చేపడుతున్న కార్మిక, కర్షక, సామాన్య ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విజయవాడలో ఈనెల 27, 28 తేదీలలో రెండు రోజులు పాటు జరిగే మహాధర్నాను జయప్రదానికి గాజువాకలో ఈనెల 20న సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు రైతు నాయకులు తెలిపారు. ఈ మేరకు సిపిఐ కార్యాలయంలో రైతు, కార్మిక సంఘాల నాయకులు కరపత్రం ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో రైతు, కార్మిక సంఘాల నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజు, వై.ఎన్. భద్రం, రాజాన దొరబాబు, కే.సన్యాసిరావు, కోన లక్ష్మణ్, కోరుబిల్లి శంకర్రావు, సత్యనారాయణ, సూరిబాబు పాల్గొన్నారు.

'భవిష్యత్తు గ్యారెంటీ'పై ప్రచారం

ప్రజాశక్తి అచ్యుతాపురం : మండలంలోని పూడి గ్రామంలో మంగళవారం రాత్రి టిడిపి మండల శాఖ అధ్యక్షుడు జనపరెడ్డి నరసింహరావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం చేశారు. ఇందులో పాల్గొన్న టిడిపి ఎలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ సైకో పాలన పోవాలని టిడిపి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లాలం నాగేశ్వరరావు, లాలం రమణ, చందా ముసలి నాయుడు, రాజాన నాయుడు, సిరపరపు తాతారావు, లాలం రమేష్, రాజా కృష్ణ పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని బిఆర్ తాళ్లవలస పంచాయతీ బొత్సపేట గ్రామంలో బుధవారం టిడిపి మండలఅధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ కోరాడ రాజబాబు పాల్గొని గ్రామంలో రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను, హామీల అమలులో వైఫల్యాలను వివరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి కె.దామోదరరావు, ఉపాధ్యక్షురాలు లీలావతి పాల్గొన్నారు

పలు చోట్ల 'ఎపికి జగన్ ఎందుకు కావాలి'

మహిళకు కరపత్రం ఇస్తున్న దిలీప్ కుమార్, సూరిబాబు

ప్రజాశక్తి-అనకాపల్లి

మండలంలోని అక్కిరెడ్డిపాలెం గ్రామ సచివాలయం దగ్గర బుధవారం ఏపీ నీడ్స్ జగన్ ప్రోగ్రాం జరిగింది. ఎపి ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ఎంపిపి గొర్లి సూరిబాబు, వైసిపి మండల అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద పాల్గొని మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాలపు శాంతి సూరప్పారావు, వైసిపి నాయకులు నారపిన్ని ప్రసాద్, అమిటి ధనలక్ష్మి, అప్పలరాజు, బొండా అప్పారావు, కృష్ణం రాజు, అక్కిరెడ్డి శ్రీను, తామర్ల వెంకట అప్పారావు, పంతం శ్రీను, ఎంపిడీవో నరసింహారావు, ఈవోపీఆర్డి ధర్మారావు పాల్గొన్నారు.

కశింకోట : ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా కశింకోట సచివాలయం-3లో బుధవారం సంక్షేమ పథకాల జాబితా అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, వైస్ ఎంపిపి పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు మలసాల కిషోర్, ఎంపీడీవో వివి రవికుమార్, ఈవోపీఆర్‌డి ఎన్ రమేష్, సర్పంచ్ జయరజని పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండలంలో మడుతూరు గ్రామంలో బుధవారం ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను వైసిపి మండల అధ్యక్షులు దేశంశెట్టి శంకర్రావు ఎగరవేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లాలం రాంబాబు, జెడిపి కో-ఆప్షన్ సభయులు నరమాల కుమార్, వైసిపి నాయకులు కోన బుజ్జి, రాజాన విజయ్, సర్పంచ్ మోటూరు సంజీవ్, ఎంపీటీసీ, శనివాడ జువ్వాలనాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని మారేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆవుగడ్డ కన్నతల్లి ఆధ్వర్యాన ఎపి జగన్ ఎందుకు రావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వైసిపి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లే అనురాధ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆవుగడ్డ రమాదేవి, వైసిపి మండల అధ్యక్షుడు బూరె బాబురావు, నాయకులు ఆవుగడ్డ రామ్మూర్తి నాయుడు, ఇన్చార్జి ఈఓపిఆర్డి సంతోష్ నలిని, కెవి రమణ, ఆవుగడ్డ భరద్వాజ పాల్గొన్నారు.

గొలుగొండ : ప్రజలకు సంక్షేమ పాలన అందించడమే సీఎం జగన్ ధ్యేయమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ కోరారు. బుధవారం గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం గ్రామంలో ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ప్రగతి, సంక్షేమం డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమారి, వైస్ ఎంపిపి జక్కు నాగమణి, వైసిపి మండల అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, నాయకులు లోచల సుజాత, మాకిరెడ్డి రామకృష్ణనాయుడు, సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి పాల్గొన్నారు.

చీడికాడ : మండలంలోని సిరిజం గ్రామంలో బుధవారం ఆంధ్ర రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మండల సచివాలయ కన్వీనర్ చైతన్య, పార్టీ కన్వీనర్ జి రాజబాబు ఆధ్వర్యంలో చేపట్టారు. ఇంటింటికి ప్రచారం చేసి జగన్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొరచా నారాయణమూర్తి, కన్నూర్ ప్రసాద్, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మాడుగుల : మండల కేంద్రం సచివాలయం 1 పరిధిలో జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. మాడుగుల ఎంపిపి రామధర్మజ అధ్యక్షతన పల్లెకి పోదాం రా, ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మీనా కుమారి సర్పంచ్ ఎడ్ల కళావతి, వైస్ సర్పంచ్ శ్రీనాథ శ్రీనివాసరావు, వైయస్సార్సీపీ కన్వీనర్ బొమ్మిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

కోటవురట్ల : మండలంలోని కైలాసపట్నం గ్రామంలో జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి ఆధ్వర్యంలో జగనన్న ఎందుకు కావాలి కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు సత్యవతి మాట్లాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు తిప్పల గురుమూర్తిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, మండల వైసీపీ అధ్యక్షులు కిల్లాడ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ దత్తుడు రాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పైల రమేష్, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు, పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్ : మున్సిపాలిటీలోని 15, 16 వార్డులో ఆంధ్ర ప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం వార్డులో పర్యటించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, కౌన్సిలర్లు మాకిరెడ్డి బుల్లిదొర, వీరమాచినేని జగదీశ్వరి, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ, తమరాన శ్రీనివాస్, మురళీకృష్ణ, ముస్లిం సంచార జాతుల డైరెక్టర్ చోటి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సీతమ్మధార : ఎపి అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమని ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు కొనియాడారు. 43వార్డు శ్రీనివాసనగర్ దాడి రామూర్తి కళ్యాణ మండపం వద్ద 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే. కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,ఎపిడి పద్మావతి, జెసిఎస్ మండల కన్వీనర్లు బులుసు జగదీశ్, అమర్ రెడ్డి, జిల్, బైర వెంకట్, దొప్ప చంద్రశేఖర, పారుపల్లి రవి, సన్యాసిరావు, వల్లి, ఖాదర్ పాల్గొన్నారు.

18న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి- సబ్బవరం : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల18న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సీతాలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెటిరో డ్రగ్స్ కంపెనీ వారు డిగ్రీలో బిఎస్సి (కెమిస్ట్రీ) ఎమ్మెస్సి (కెమిస్ట్రీ) 2020, 2021, 2022, 2023 సంవత్సరాలలో ఉత్తీర్ణత పొందిన యువకులు తమ బయో డేటా, సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు 18న ఉదయం 10 గంటలకు హాజరు కావాలని కోరారు.

బొర్రమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని వంగలి గ్రామంలో నిర్మాణంలో ఉన్న బొర్రమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి టెక్కలి పాలెం గ్రామానికి చెందిన యువనాయకుడు ఎన్ఆర్‌ఐ గొంప రమణ లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గొంప రమణను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్‌పిటిసి పైల రమణ, డీలర్ శ్రీను, దొగ్గ కృష్ణ, మాజీ ప్రెసిడెంట్ పంచాడ శ్రీను, ఎర్రవారి కుటుంబ సభ్యులు, బొర్రమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రక్తహీనత ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : రక్తహీనత వున్న విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఈఓ సువర్ణరాజు అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో హెల్త్ అంబాసిడర్స్, ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎమ్స్‌కు రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కె.వెంకటకృష్ణ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులందరికీ ప్రతి గురువారం ఐరన్ మాత్రలను ఆశా వర్కర్ సాయంతో వేయించాలని, ప్రతి మూడు నెలలకు వైద్య ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ శాతాన్ని రికార్డు చేయాలని కోరారు. ప్రతిరోజు రెండు చొప్పున జనరల్ పోలిక్ మాత్రలు వేయించే బాధ్యత హెల్త్ అంబాసిడర్స్ తీసుకోవాలన్నారు. పౌష్టికాహారంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ బి.కాశీవిశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

చెరువులో పూడిక తీత పనుల ప్రారంభం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని దోసూరు పంచాయతీలో సర్వే నెంబరు 131లో చెరువులో పూడిక తీత పనులను బుధవారం గ్రామ సర్పంచ్ నర్మల సుజాత రామకృష్ణ ప్రారంభించారు. చెరువు పనులకు ఏషియన్ పెయింట్స్ ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి మనోహర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేంబ్రిడ్జ్ పాఠశాలలో బాలల దినోత్సవం

ప్రజాశక్తి- కశింకోట : మండలంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాల బాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, మ్యాజిక్ షో మొదలైన నిర్వహించి, బుధవారం బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలాసన్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కుల, వర్గ, సామాజిక, ఆర్థిక పరిస్థితిపై అభిప్రాయ సేకరణ

ప్రజాశక్తి- అనకాపల్లి : కుల, వర్గ, సామాజిక, ఆర్థిక పరిస్థితిపై నవంబరు 15, 16వ తేదీలలో మధ్యాహ్నం 2.30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా బిసి సంక్షేమ సాధికారత అధికారి కె.రాజేశ్వరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి కుల, వర్గ, సామాజిక, విద్య, ఆర్థిక, అభివృద్ధి వారి ప్రస్తుత స్థితిని తెలుసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, తదితర ప్రజాప్రతినిధులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ తదితర సంఘాల నాయకులు, మేధావులు, విరివిగా పాల్గొని తమ అభిప్రాయాలను సలహాలు సూచనలను తెలియజేయాలని ఆమె కోరారు.

అన్న సమారాధన

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి పట్టణం భీముని గుమ్మం వద్ద శ్రీనూకాంబిక తీన్మార్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. దీనిని వైసిపి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గొర్లి దినకరబాబు, బొద్దపాటి చిన్న రాజారావు, కటారి దేవుడు, బండి ప్రసాదు, తట్టా మధు, చెవిటి చంటి, ఆడారి రవి, రేబాక ఇంద్ర కుమార్, దాడి శ్రీను, నందవరపు కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

రవిని సత్కరిస్తున్న టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు

ఆసియా పారా క్రీడల విజేత రవికి పైలా సత్కారం

ప్రజాశక్తి- కె.కోటపాడు : చైనాలోని హంగ్జేలో జరిగిన ఆసియా పారా క్రీడల్లో షాట్‌పుట్ క్రీడా విభాగంలో రజత పతాకం సాధించిన మండలంలోని వారాడ శివారు సిరికివానిపాలెం గ్రామానికి చెందిన రొంగలి రవిని టిడిపి మాడుగుల నియోజకవర్గ పైలా ప్రసాదరావు, గ్రామ పెద్దలు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ చిన్న గ్రామం నుండి నుంచి వెళ్లి దేశానికి పేరుప్రఖ్యాతలు తీసుకురావడం స్ఫూర్తిదాయకమని, రవిని యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రవికి పైలా ప్రసాదరావు రూ.5 వేలు ప్రోత్సాహకం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల అప్పలనాయుడు, సింగన్నదొరపాలెం సర్పంచ్ వెలగల పైడంనాయుడు, కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహనాయుడు, జనసేన నాయకులు రాయవరపు మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి-చోడవరం : వైసిపి కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. మండలంలోని పిఎస్ పేట, ముద్దుర్తి గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించి కార్యకర్తలతో ఇష్ట గోష్టి నిర్వహించారు. పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలు కాని హామీలతో టిడిపి జనసేన పార్టీలు ప్రజల ముందుకు వస్తున్నాయని, వాటిని తిప్పి కొట్టాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, వైసిపి మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, ఒరుగంటి నెహ్రూ, దన్నిన వెంకట్రావు, చోడవరం సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీను పాల్గొన్నారు.

సచివాలయాలతో మెరుగైన సేవలు

ఎమ్మెల్యే బాబూరావు

ప్రజాశక్తి -నక్కపల్లి:ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సుపరిపాలన అందించాలన్న ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని ఎమ్మెల్యే గొల్ల బాబురావు తెలిపారు. మండలంలోని వేంపాడులో బుధవారం నూతనంగా నిర్మించిన సచివాలయం, ఆర్‌బికే భవనాలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి అనేక సంక్షేమ పథకాలు, వివిధ సర్టిఫికెట్లు ప్రజల ముంగిటకు చేరవేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందజేయడం జరుగు తుందన్నారు. ఆబికెలతో ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుపల్లి నూకరత్నం, ఎంపీపీ రత్నం, జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, వైస్ ఎంపీపీ నానాజీ, ఎంపిటీసీ సభ్యులు మధు, తహశీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, వేంపాడు పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జి అయినంపూడి మణిరాజు, వైసిపి మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి, నక్కపల్లి, గొడిచెర్ల పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జిలు ఎలమంచిలి తాతబాబు, పొడగట్ల పాపారావు, నాయకులు సూరకాసుల గోవింద్, చందర్రావు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బాలింతల ఆరోగ్యంపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి- కోటవురట్ల:సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలని బుధవారం మండల సమావేశ మందిరంలో సిడిపిఓ శ్రీవిద్య పిహెచ్సి వైద్యులు, ఎంఈఓ రామారావు ఆయా శాఖల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, చిన్నారులు, బాలింతల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందరావు, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది సచివాలయ సిబ్బంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన అధికారులు

పుస్తక పఠనంతో విజ్ఞానం

కొనసాగిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని పెద బోదు గల్లం హైస్కూల్‌లో గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం పుస్తకాల ప్రదర్శన చేపట్టారు. హెచ్‌ఎం సీహెచ్.సత్యనారాయణ, తెలుగు ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు ఆధ్వర్యంలో పాఠశాల గ్రంధాలయంలో 2050 పుస్తకాలను ప్రదర్శనగా ఉంచారు.చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జనార్ధన్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన చేపట్టారు.

మాడుగుల:56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం రెండవ రోజు కొనసాగాయి. గ్రంథాలయ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన ఏర్పటు చేశారు. విద్యార్థులు పుస్తకాలను పరిశీలించి పఠించారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ కళావతి, వైస్ సర్పంచ్ శ్రీనాథ్ శ్రీనివాసు, మాజీ సర్పంచ్ డి.సూర్యారావు, పంచాయితీ సెక్రటరీ సిహెచ్.నాయుడు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

కోటవురట్ల:స్థానిక శాఖ గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు ఆధ్వర్యాన నీకు నచ్చిన చిత్రం పేరుతో విద్యార్థులకు చిత్రలేఖనం నిర్వహించారు. పలు పాఠశాలల నుంచి విద్యార్థులు సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఈఓ రామారావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తకోట:జాతీయ శాఖ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కొత్తకోట పెంటపాటి సూర్యారావు మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన లో సుమారు 2 వేల 816 పుస్తకాలు 15 విభాగాలు రూపంలో ప్రదర్శించారు. ప్రధానో పాధ్యాయులు కె.నాగేశ్వరరావు, ఇన్ చార్జ్ ప్రధానోపా ధ్యాయులు వాసవీ లత, ఉపాధ్యాయులు గుమ్ముడు కన్నయ్య దొర పాల్గొన్నారు. కొత్తకోట శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు క్విజ్" పోటీలు నిర్వహించారు. 20న బహుమతి ప్రదానం చేయ నున్నట్టు గ్రంథాలయ అధికారిని వరహమణి చెప్పారు.

పాయకరావుపేట:స్థానిక శాఖ గ్రంథాలయంలో సీనియర్స్, జూనియర్స్ విభాగంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వికాస్ తరంగణి సభ్యులు చిక్కాల శ్రీనివాసరావు, వైయస్సార్ సిపి బీసీ నాయకులు సత్తిబాబు, గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు, గ్రంథాలయ కమిటీ సభ్యులు రత్నం పాల్గొన్నారు.

గొలుగొండ:గొలుగొండ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో గంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక పఠనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. కొత్త మల్లంపేట, కేజీబీవీ బాలికలు, జోగంపేట హైస్కూల్ విద్యార్థులు బహుమతులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రామకృష్ణమాస్టర్ పాల్గొన్నారు.

అచ్యుతాపురం : అచ్యుతాపురం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి దొడ్డి కోటేశ్వరరావు ఆధ్వర్యాన పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎం.లలిత పుస్తక పఠనం ఆవశ్యకత గురించి తెలియజేశారు. విద్యార్థులు జనరల్ నాలెడ్జిపై పలు ప్రశ్నలు అడగ్గా ఆమె సమాధానాలు చెప్పారు.

సబ్బవరం : విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలని ఎంఈఒ-2 బిఎస్ఎన్ మూర్తి అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో రెండో రోజు గ్రంథాలయాధికారి వి.శిరీష ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఉపాధ్యాయులు టి.నాగమణి, సిహెచ్ఎ.సునీత, సింహాద్రి పాల్గొన్నారు.

పరవాడ : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయం అధికారి కెవి లక్ష్మణరావు ఆధ్వర్యంలో పుస్తకం ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఎపిఎస్ఆర్టీసి కండక్టర్ జంగాల నాగేశ్వరరావు, ఉక్కు సాహితీ సమైక్య అధ్యక్షులు కెవి.రామారావు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట శాఖ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాల ప్రదర్శనను వైస్ ఎంపిపి పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఉగ్గినపాలెం సర్పంచ్ కలగా గున్నయ నాయుడు, గ్రంథాలయం అధికారి కె.వరలక్ష్మి విధ్యార్థులు పాల్గొన్నారు. తాళ్ళపాలెం శాఖ గ్రంథాలయంలో మండల కో ఆప్షన్ సభ్యులు సతీష్, భీమవరం సర్పంచ్ హనుమంతు వెంకట లక్ష్మణరావు, వైసిపి నాయకులు చిన్ని వల్లభనారాయణరావు, ఇందలి ముసలి నాయుడు, చిన్ని రాజీవ్, గ్రంథాలయ అధికారి జగన్ పాల్గొన్నారు.

దేవరాపల్లి:స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఓ.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కాశీపురం జెడ్‌పి హైస్కూల్, కైరళీ స్కూల్, ఉషోదయ పాఠశాల, ఎంపీపీ పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంఇఒ బి.పడాల్ దాస్, ఉపాధ్యాయులు ఎల్.సత్యనారాయణ, కోటాన రాంబాబు, సందీప్, లావణ్య పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట:గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా బుచ్చయ్యపేట శాఖ గ్రంథాలయ అధికారి కృష్ణారావు ఆధ్వర్యాన బుధవారం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు.

పరవాడ : మండలంలోని సంస్కృతి గ్లోబల్ స్కూల్లో బుధవారం గ్రంథాలయం వారోత్సవాలలో భాగంగా ఇంగ్లీష్ క్లబ్ ఆధ్వర్యాన "భాషా పరిజ్ఞానానికి వారధి" అన్న అంశంతో ఏర్పాటు కార్యక్రమంలో చిన్నారులు ఉత్సహంగా పాల్గొన్నారు. ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.సీతలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ బృందానికి సీఈఓ కె. నిశంత్ అభినందనలు తెలిపారు.

ములగాడ : గ్రంథాలయాలను అభివృద్ధి చేయడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పబ్లిక్ లైబ్రరీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పిఎస్ఎన్.మూర్తి అన్నారు. ప్రకాష్‌నగర్ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్నారు. ప్రతీ పరిశ్రమ కార్పొరేట్ సామాజిక బాధ్యతగా గ్రంథాలయాల అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఇఒ ఎల్.వెంకటరావు, గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్. భాగ్యలక్ష్మి, హెచ్ఎంలు హరికృష్ణ, సాయికుమార్, బాలాజీ, కుమార్, రచయిత కె.సత్తిరాజు, పాల్గొన్నారు. అనంతరం 'యువతపై సెల్ ఫోన్ల దుష్ప్రభావం'పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు.

భీమునిపట్నం : స్థానిక శాఖా గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు.మాజీ కౌన్సిలర్ ఎం లక్ష్మణరావు , పలువురు విద్యార్థులు పుస్తక ప్రదర్శనను తిలకించారు. శాఖా గ్రంధాలయాధికారి మహేష్ పాల్గొన్నారు

సీతమ్మధార : గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సహృదయ సాహితి నిర్వహణలో గ్రంథాలయం పుస్తకం అనే అంశం పై కవి సమ్మేళనం జరిగింది. శేఖర మంత్రి ప్రభాకర్ అధ్యక్షతన డాక్టర్ వేణు ఆధ్వర్యంలో డాక్టర్ డివి సూర్యారావు పుస్తకం విశిష్టతను వివరించారు.

ఆనందపురం:జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. గ్రంథాలయ సేవలపై అవగాహనకు ర్యాలీ నిర్వహించారు. ఆనందపురం హైస్కూల్, యుపి పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు చందక సూరిబాబు, కొట్యాడ రెడ్డిబాబు, రాహుల్, సత్యనారాయణ లైబ్రేరియన్ బివిఎస్ అప్పారావు పాల్గొన్నారు

ఎంవిపి కాలనీ:ఎంవిపి కాలనీ నగరశాఖ గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన, డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సచివాలయ సిబ్బంది మెడికల్ సెక్రటరీ ఎస్ సుభాషిని, ఎడ్యుకేషనల్ సెక్రటరీ పి. ప్రత్యూష, ప్రముఖ సాహితీవేత్త సుసర్ల సర్వేశ్వర శాస్త్రి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కో-ఆర్డినేటర్

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ప్రజాశక్తి-కోటవురట్ల:డ్వాక్రా రుణాలు తీసుకుని పతి మహిళ ఆర్థిక వ్యాపారంతో స్థిరపడాలని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ సత్యవేణి సూచించారు. బుధవారం ఆమె వెలుగు కార్యాలయం వద్ద సీసీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానంగా ఆర్థిక అక్షరాస్యత పట్ల దృష్టి సారించాలన్నారు. మొబైల్ బుక్ కీపింగ్, పండింగ్ వెరిఫికేషన్ లోకాస్ యాప్‌పై రివ్యూ నిర్వహించారు. అర్హత కలిగిన వారందరికీ రుణాలు సకాలంలో అందించడంతో పాటు సభ్యులందరికీ బ్యాంకు రుణాలు ఖాతాలో నిల్వల పట్ల ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి కోఆర్డినేటర్ కరుణానిధి, ఏపీఎం, సీసీలు పాల్గొన్నారు.

రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలో సకాలంలో వర్షాలు పడకపోవడంతో వరి పొలాలు పొట్ట దశలో ఎండిపోయిన పరిస్థితులు ఉన్నాయని రైతు సంఘం నాయకులు గోలకొండ నూకినాయుడు, మడ్డు సత్యనారాయణ (గైరమ్మ), ఒనుం శ్రీనివాసరావు, బంటు రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మండలంలోని పలు గ్రామాల్లో వరి పొలాలను సందర్శించారు. బుచ్చింపేట, ఎన్.కొత్తూరు, కొవ్వూరు, కొమరవోలు, రోలుగుంట గ్రామాల్లో పొట్ట దశలో పంట ఎండి పోయిందన్నారు. ఎకరానికి 30వేలు పెట్టుబడి పెట్టిన రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. అధికారులు స్పందించి కరువు మండలంగా ప్రకటించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. అనంతరం మండల తహశీల్దార్ వరహాలుకు వినతిపత్రం అందజేశారు.

పంటలను పరిశీలిస్తున్న నేతలు

భవనాన్ని పరిశీలిస్తున్న నాయకులు

భవనం నిర్మాణంలో నాణ్యత ఏదీ?

అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని పప్పుశెట్టి పాలెం గ్రామంలో కమ్యూనిటీ భవన నిర్మాణ పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, అఖిలభారత యువజన సమాఖ్య నాయకులు జి.రాధాకృష్ణ ఆరోపించారు. బుధవారం ఈ కమ్యూనిటీ భవనంను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కమ్యూనిటీ భవనంకు సుమారు పది లక్షల గ్రాంటు ఇచ్చినప్పటికీ అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై సొమ్ము చేసుకున్నారన్నారు. కమ్యూనిటీ భవనానికి నాణ్యత లేని ఇసుక, సిమెంట్ తక్కువ వాడారని, నాణ్యతలేని డోర్లు, కిటికీ డోర్లు కాకుండా ఊసలను అమర్చారన్నారు.

డిసెంబర్ నాటికి భవనాల నిర్మాణం

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలో 16 సచివాలయ భవనాలకు నిధులు మంజూరు కాగా ఏడు పంచాయతీలకు భవన నిర్మాణాలు పూర్తి అయ్యాయని మండల ఇంజనీరింగ్ అధికారి ఉమామహేశ్వరుడు తెలిపారు. సెకండ్ శ్లాబ్‌లో నాలుగు, ఫస్ట్ శ్లాబ్‌లో రెండు, మూడు బేస్‌మెంట్ స్థాయిలో ఉన్నాయన్నారు. బుచ్చింపేట, కుసర్లపూడి, నిండుగొండ, కొండపాలెం, శరభవరం, కొమరవోలు, కొండపాలెం సెకండ్ శ్లాబ్ రోలుగుంట, జానకిరాంపురం, గుండుబాడు, రత్నంపేట, బేస్‌మెంట్ లెవెల్లో ఎంకె.పట్నం, కొవ్వూరు, అడ్డసరం గ్రామాలు ఉన్నాయన్నారు. డిసెంబరు నాటికి వీటిని పూర్తి చేస్తామన్నారు.

ఘనంగా బిర్సాముండా జయంతి

ప్రజాశక్తి-ఉక్కునగరం : ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలోకూర్మన్నపాలెం కూడలిలో ఆదివాసీ ఉద్యమ నేత బిర్సాముండా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్టీల్ వైఎస్ఆర్‌టియూసి ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప, ఆదివాసీ నేతలు డి. రమేష్ , కుంజా భిక్షమయ్య పాల్గొన్నారు.

గొలుగొండ:మండలంలోని కృష్ణదేవిపేట అల్లూరి పార్కులో బుధవారం బిర్సాముండా 149వ జయంతిని ఘనంగా నిర్వహించారు. డిటిడబ్ల్యూఏ వి.నాగశిరీష ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా బిర్సాముండా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం పార్కులోని అల్లూరి, గంటందొర సమాధులను సందర్శించి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన థింసా నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏఎల్‌పురం సర్పంచ్ లోచల సుజాత, మాజీ జెడ్పీటీసీ చిట్ల చలపతిరావు, అనకాపల్లి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ జిల్లా మెంబర్ ఎం.అప్పలరాజు, ఏపి ఆదివాసీ గిరిజన సేవా సంఘం సెక్రటరీ బండి గంగరాజు, తాండవ హెచ్ఎం డి.సత్యనారాయణ, రామన్నపాలెం హెచ్ఎం జి.సురేష్ కుమార్, హెచ్‌డబ్ల్యూఓలు టి.మల్లేష్, ఈశ్వరరావు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కెడిపేటలో నివాళి అర్పిస్తున్న నాయకులు

ఏచూరికి సమస్యను తెలుపుతున్న అప్పలరాజు

ఏచూరి దృష్టికి హెటిరో పైప్‌లైన్ సమస్య

ప్రజాశక్తి-నక్కపల్లి: హెటిరో పైప్ లైన్ సమస్య ను సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి దృష్టికి తీసుకు వెళ్లినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు స్థానిక విలేకరులకు తెలిపారు. విజయవాడలో బుధవారం జరిగిన అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ భేరి బహిరంగ సభకు ఏచూరి విచ్చేయడంతో ఆయనను కలిసి హెటిరో పైప్‌లైన్‌పై వినతి పత్రం అందజేశామన్నారు. కొత్త పైపులు ఏర్పాటు చేయడంతో మత్స్యకారులకు కలుగు ఇబ్బందులను, నష్టాలను ఆయన దృష్టికి తీసుకు వెళ్ళమన్నారు.ఎన్‌జిటిలో కేసు విచారణలో ఉండగా అన్ని అనుమతులు లేకుండా, చట్టాలను ఉల్లంఘించి కంపెనీ యాజమాన్యం రెండవ పైప్లైన్ పనులు ప్రారంభించిందని ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు .వినతి పత్రం అందజేసిన వారిలో మండల కార్యదర్శి ఎం.రాజేష్, రాజయ్యపేట శాఖ కార్యదర్శి ఎం.మహేష్ బాబు తదితరులు ఉన్నారు.

విద్యార్థులను ప్రశ్నిస్తున్న ఆర్‌జెడి

కెజిబివిని సందర్శించిన ఆర్‌జెడి

ప్రజాశక్తి-నక్కపల్లి:స్థానిక కెజీబీవీ పాఠశాలను బుధవారం ప్రాంతీయ విద్యా సంచాలకులు జ్యోతికుమారి ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి స్టడీ అవర్స్ పై చర్చించారు. విద్యార్థులను పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలడిగి సంతృప్తి వ్యక్తం వ్యక్తం చేశారు. విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించారు. స్టడీ అవర్ టీచరు కన్యాకుమారిని అభినందించారు. లిప్ అమలవుతున్న తీరు పరిశీలించి చిన్నారులకు పలు సూచనలు చేశారు. శతశాతం పదిలో ఫలితాలు తీసుకు రావాలన్నారు. ఇదే కళాశాలలో పది పూర్తయిన తరువాత చదువుకునే పిల్లలెంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థుల నోట్సులు పరిశీలించారు. వీరి వెంట మండల విద్యాశాఖాధికారి కె.నరేష్, ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, సి.ఆర్.పి డి.అప్పారావు ఉన్నారు.

మాట్లాడుతున్న పైలా ప్రసాదరావు

సమిష్టి కృషితో గెలుపు

ప్రజాశక్తి-మాడుగుల:తెలుగుదేశం, జనసేన నియోజకవర్గ నేతల ఆత్మీయ సమావేశం మాడుగులలో నిర్వహించారు. జనసేన తెలుగుదేశం పార్టీలు కలిసి అధికారంలోకి వస్తుందని జనసేన పార్టీ సమన్వయకర్త రాయపు రెడ్డి కృష్ణ తెలిపారు. సమిష్టి కృషితో గెలుపు ఖాయమన్నారు. తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి.వి.జి కుమార్, పైలా ప్రసాదరావు, మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు, పాల్గొన్నారు.

సాఫ్ట్ స్కిల్స్‌తో ఆత్మవిశ్వాసం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు భయాన్ని పోగొట్టడంలో సాఫ్ట్ స్కిల్స్ కీలకపాత్ర పోషిస్తాయని భాషావేత్త, సెంటర్ ఫర్ ఎమోషనల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ అన్నారు. సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఫర్ ఉమెన్ (స్వయంప్రతిపత్తి) ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ ఆధ్వర్యాన "లైఫ్ స్కిల్స్ ద్వారా విద్యార్థులను సాధికారతపరచడం అనే అంశంపై నాలుగు రోజుల వర్క్‌షాప్ బుధవారం నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, డొమైన్ జ్ఞానాన్ని బుద్ధిపూర్వకంగా సంపాదించడానికి, విద్యార్థులకు సామర్ధ్యంతో కూడిన నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి కమ్యూనికేషన్ అడ్డంకులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు తమ విద్య, వృత్తి జీవితంలో స్మార్ట్ గోల్ సెట్టింగ్, ఎఫెక్టివ్ పర్సన్ ఓరియెంటెడ్ మేనేజ్‌మెంట్ కోసం నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ షైజీ, వైస్ ప్రిన్సిపల్ హేమ, డాక్టర్ ఓ.అరుణాదేవి, డాక్టర్ పి.కె జయలక్ష్మి, వీణ మాట్లాడారు.

‘ఇల్లు ఇప్పిస్తానని ఎమ్మెల్యే వాసుపల్లి మోసం’

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ 2014 నుంచి 2019 వరకు పేద మధ్య తరగతి కుటుంబాలకు ఇళ్లు ఇప్పిస్తానని కొన్ని వేల డీడీలు తీయించి లబ్ధిదారులను మోసం చేశారని జనసేన పార్టీ మత్స్యకార విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూగి శ్రీనివాసరావు ఆరోపించారు. బుధవారం డాబా గార్డెన్స్‌లోని తన గృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఎల్ఐసి సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, డీడీలు కట్టిన లబ్ధిదారులందరికీ న్యాయం చేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలు ఇల్లు కోసం రూ.5 వేలు, రూ.25 వేలు, రూ.లక్ష చొప్పున డీడీలు కట్టినప్పటికీ వారికి ఎమ్మెల్యే గణేష్ కుమార్ ఇల్లు మంజూరు చేయలేదన్నారు. వైసిపి కార్యకర్తలకు మాత్రమే సీ హార్స్ (చిలకపేట) జంక్షన్ వద్ద వాసుపల్లి ఇల్లు ఇప్పించారని ఆరోపించారు. దక్షిణ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గణేష్ కుమార్ చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లుక్స్ గణేష్, గరికిన హరి, అనిల్, తెలుగు అర్జున్, తెలుగు లక్ష్మి, దాసు, రాంబాబు ఎర్రంశెట్టి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే బాల్య వివాహాలను అరికట్టగలం

-జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్

ప్రజాశక్తి-విశాఖపట్నం : చట్టాలపై అవగాహన ద్వారానే సమాజంలో జరిగే బాల్య వివాహాలను అరికట్టగలమని జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ పేర్కొన్నారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమన్నారు. వివాహ సమయంలో అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలుగా పేర్కొంటూ వయసు నిర్ధారణ పత్రాలు ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. బాల్య వివాహాలు, ఇతర న్యాయపరమైన అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హితవు పలికారు. బాల్య వివాహాల నివారణపై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయస్సు నిర్ధారణ పత్రాలు ఉంటేనే పెళ్లికి అర్హులని, దీనిపై అధికారులు విరివిగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివాహం చేసుకున్న దంపతులు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. ఫంక్షన్ హాళ్ళు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు ఇతర పెళ్లి వేదికల వద్ద కనీస వివాహ వయస్సును ధ్రువీకరించే పత్రాలు సమర్పిస్తేనే వివాహాలు చేసేందుకు అనుమతి ఇవ్వాలన్నారు. అనంతరం బాలల హక్కులకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో డిఎల్ఎస్ఎ జిల్లా కార్యదర్శి ఎమ్‌వి.శేషమ్మ, డీఆర్వో కె.మోహన్ కుమార్, డీఎల్డీవో పూర్ణిమా దేవి, ఐసిడిఎస్ పీడీ వెంకటేశ్వరి, డీఈవో చంద్రకళ, ఎల్డిఓలు, అధికారులు పాల్గొన్నారు.

కరువు జిల్లాలుగా ప్రకటించాలి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:రాష్ట్రంలో పంట నష్టం కలిగిన జిల్లాలను కరువు జిల్లాల వారిగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం నర్సీపట్నం మండలం దుగ్గాడ గ్రామంలో వర్షాలు లేక ఎండిపోతున్న పంట పొలాలను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అన్నం పెట్టే రైతన్నను కాపాడలేని దౌర్భాగ్యం నెలకొందన్నారు. దేశానికి వెన్నుముక్కలాంటి రైతుకి తీవ్రమైన నష్టం జరుగుతుంటే వ్యవసాయ రాష్ట్ర యంత్రాంగం, ప్రభుత్వ అధికారులు పంట నష్టాన్ని పర్యవేక్షణ చేయలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు ఎన్నికల పబ్లిసిటీ కోసం గ్రామాల్లో ఆర్భాటాలు చేస్తున్నారన్నారు. రైతాంగంపై జాలి, దయ ఉంటే పంట నష్టం కరువు జిల్లాలుగా ప్రకటించాలని, పంట నష్టం కలిగిన ఎకరాకి రూ.30 నుండి 50వేల వరకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, నర్సీపట్నం టౌన్ రూరల్ మండల కార్యదర్శులు జి.గురుబాబు, నల్లబెల్లి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వరి పంటను పరిశీలిస్తున్న జెవి సత్యనారాయణమూర్తి

వైసిపి ఓటమి ఖాయం

-ఎమ్మెల్యే గంటా

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓటమి ఖాయం అని ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎంవిపి కాలనీలోని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడారు. జగన్ సొంత జిల్లా కడపలో వైసిపి పునాదులు కదులుతున్నాయని, అందుకే ప్రతిపక్షాల మీద కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ప్రొద్దుటూరు ఇంఛార్జ్ ప్రవీణ్ కుమార్, పులివెందుల ఇంఛార్జి రవీంద్రనాధ్‌రెడ్డిపై ఎప్పుడో జరిగిన సంఘటనలపై కేసు పెట్టి రిమాండ్‌కు తరలించడం చూస్తే జగన్‌లో భయం లో మొదలైందని అర్థం అవుతుందన్నారు. మీడియా సమావేశంలో జనసేన నేతలు పసుపు లేటి ఉషాకిరణ్, బొడ్డేపల్లి రఘు, సంకు వేంకటేశ్వరరావు, టీడీపీ నేత నజీర్ పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : బాలల దినోత్సవం సందర్భంగా ఉషోదయలోని హిడెన్ స్ప్రౌట్స్ పాఠశాల మానసిక వికలాంగ పిల్లలకు గురుస్థానం పాఠశాల యాజమాన్యం నిత్యావసర వస్తువులను అందించింది. గురుస్థానం పాఠశాల డైరెక్టర్ ఎస్.ఖాన్ మాట్లాడుతూ, మానసిక వికలాంగ పిల్లలకు ప్రేమగా, గౌరవంగా చూడాలన్నారు. పిల్లలతో కలిసి ఎస్.ఖాన్ భోజనం వడ్డించడం, కేక్ కట్ చేయడం తదితర కార్యక్రమాలతో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిషా.కె, ప్రిన్సిపల్ గౌసియా బేగం, హిడెన్ స్ప్రౌట్స్ పాఠశాల సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

‘వైసిపి పాలనలో మత్స్యకారులకు అన్యాయం’

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : వైసిపి ప్రభుత్వంమత్స్యకారులకు తీవ్రంగా అన్యాయం చేస్తుందని జనసేన దక్షిణ నియోజకవర్గ నాయకుడు చీకటి రమేష్ ఆరోపించారు. బుధవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వేటలో ప్రాణాలు కోల్పోతున్న మత్స్యకారుల కుటుంబాలకు నష్టపరిహారం సక్రమంగా అందటం లేదన్నారు. మత్స్యకారులను ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్‌చేశారు. వేట నిషేధ సమయంలో ఇస్తున్న మత్స్యకార భరోసా నష్టపరిహారమే గాని సంక్షేమ పథకం కాదన్నారు. ఈ సమావేశంలో మత్స్యకార నాయకులు గరికిన లుక్స్ గణేష్, గరికిన హరి పాల్గొన్నారు.

బాకూరులో పశు విజ్ఞాన బడి

ప్రజాశక్తి-హుకుంపేట: మండలంలోని బాకూరు పంచాయితీ బాకూరు కోటగుమ్మం గ్రామంలో పశు విజ్ఞాన బడి ఏర్పాటు చేశారు. కోళ్లకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందని పశువైద్యాధికారి వర ప్రసాద్ పేర్కొన్నారు.రైతులకు సీజనల్ వ్యాధులు, గొత్తెలు, మేకలకు నట్టల నివారణపై వివరించడం జరిగిందని ఆయన తెలిపారు. నాటుకోళ్లకు డిమాండ్ ఉందని, వీటి పెంపకంతో లాభాలు పొందవచ్చునని రైతులకు వివరించారు.